SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శనివారం 11-3-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 336 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్‌లో 2 పైసలు మొత్తం 18 పైసలు

303984

ఆంధ్రపత్రిక చందా వివరాలు

విజయవాడ ఎడిషన్ మాత్రం (అదనపు పంపిక తోపా)

	విజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
పంచవర్షిక చందా	64-50	73-00
అర్ధ సంవత్సరం	32-25	36-50
3 నెలల చందా	16-50	18-25
నెల చందా	5-50	6-25

ప్రముఖ దినపత్రిక

భారతి

తనిఖీ

ఆంధ్రలో పార్టీ నాయకత్వం సమస్య

పరిష్కార బాధ్యత ప్రధానికి వదిలివేత

శ్రీమతి గాంధితో చర్చలు జరిపిన తెలంగాణా ప్రతినిధి వర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10:

తెలంగాణా నాయకుల నేడిక్కడ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో నాయకత్వం కూర్పుచేయడం జరిగితే, దానివల్ల కలిగే మంచి చెడ్డలను గురించి చర్చించడం జరిగింది.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య నాయకత్వాన ఢిల్లీ వచ్చిన [illegible] సభ్యులు గల ప్రతినిధివర్గం ఈ సమస్యపై నిర్ణయం తీసుకొనే బాధ్యతను ప్రధానికి విడిచిపెట్టింది.

శ్రీమతి గాంధి మార్చి 17 న బంగ్లాదేశ్ యాత్రకు బయలుదేరి వెళ్లేముందు ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకొనగలరని భావించబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తన ఢిల్లీ పర్యటనను రెండు రోజులు ముందుకు మార్చుకొని నేటి రాత్రి ఇక్కడకు వస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ రేపు ఇక్కడకు వస్తున్నారు.

తెలంగాణా ప్రతినిధివర్గం నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకున్నది.

వాయుకుని ఎన్నికకు తేదీ: శుక్రవారం రాత్రే ఢిల్లీలో నిర్ణయం

హైదరాబాద్, మార్చి 10 : ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకుని ఎన్నుకునేందుకు సమావేశమయ్యే తేదీ నేటి రాత్రి ఢిల్లీలో నిర్ణయం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ తెలిపారు

పార్టీ అధిష్టాన వర్గంలో సభ్యులతో చర్చలు జరిపేందుకు శ్రీ నరసింహారావు నేటి సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెడుతున్నారు

నాయకుని ఎన్నుకునేందుకు పార్టీ అధ్యక్షుడు మధ్యలో సమావేశం కాగలదని, తాత్కాలిక బడ్జెట్‌ను ఆమోదించేందుకు కొత్త శాసన సభ ఈ నెల నాల్గవ వారారంభంలో సమావేశం కాగలదని తెలుస్తున్నది.

వి. బి. రాజు నేకటన

శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకత్వాన్ని

(మిగతా 3 వ కాలంలో)

అధిష్టానవర్గంతో చర్చలకు ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

ఏకగ్రీవంగా శాసనసభా కాంగ్రెసు నాయకుని ఎన్నిక: పి. వి. ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు ఇవ్వాళ సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఇవ్వాళ, రేపు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని రాష్ట్ర శాసనసభ నాయకత్వ వ్యవహారము గురించి భవిష్యత్ కర్తవ్యాన్ని గురించి సంభాషణలు చేస్తారు.

ఢిల్లీ వెళ్లే ముందు ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్‌తో ఆనందగ నిలయంలో కొంతసేపు సంభాషణలు చేశారు. శ్రీ ఇస్మాయిల్ ఇవాళ మధ్యాహ్నమే సాదర్లకోటనుంచి కారులో హైదరాబాద్ వచ్చారు. ముఖ్యమంత్రి తమతోపాటు ఢిల్లీ రమ్మని కోరారని, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పిలిచాక రేపు ఫలితాల తెలిశాక విజయ దుందుభితో తాము ఢిల్లీ వెళ్లదలచామని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు "బయిట్ హౌస్"లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని కొంతసేపు మాట్లాడారు. మంత్రులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ మదన్‌మోహన్, మాజీ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, మంత్రులు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, ముఖ్యమంత్రిని ఆనంద నిలయంలో కలుసుకుని కొంతసేపు మాట్లాడారు.

ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతాడన్న విశ్వాసాన్ని వెల్లడిస్తున్నారు.

ఢిల్లీ వెళ్లిన రాయబారవర్గం రాష్ట్రంలోని పరిస్థితిని ప్రధాన మంత్రికి కాంగ్రెస్ అధ్యక్షులకు ఇవ్వాళ, నిన్న ఎరుక పరచారని వారు చెప్పిందంతా ప్రధాన మంత్రి సావధానంగా విన్నారని రాయబారవర్గ సన్నిహితులు ఇక్కడ చెపుతున్నారు. మార్పుకు అవకాశం వున్నది అని ఆశ రాయబారవర్గ సన్నిహితులో ఇంకా నిరాశకాలేదు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు సచివాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాసనసభాకాంగ్రెస్ పక్షం నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకోనడానికి ఆయన నేటి సాయంత్రం ఢిల్లీ వెడుతున్నారు. రేపు సాయంత్రానికి ఆయన తిరిగి వస్తారు.

శాసనసభా కాంగ్రెసు పక్షం నాయకుని ఎన్నిక తేది ఇవాళో రేపో నిర్ణయించబడుతుందని, మార్చి 18 కన్నా ముందుగానే ఎన్నిక జరుగుతుందని, ఆయన చెప్పారు.

శాసనసభా సమావేశం మార్చి 20న జరగనున్నందున, నాయకుని ఎన్నిక 18నే జరిగేటట్లయితే, మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ఢిల్లీలో నాయకులతో మాట్లాడడానికి, మంత్రుల ప్రమాణస్వీకారానికి వ్యవధి చాలదని, అందువల్ల నాయకుని ఎన్నిక అంతకన్నా ముందుగానే జరుగుతుందని, ఆయన వివరించారు.

ఢిల్లీ వెళ్లిన తెలంగాణా నాయకుల రాయబారాన్ని గురించి అడగ్గా, తామేమీ వ్యాఖ్యానం చేయబోమని ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసిన వారు కాంగ్రెసులో ఉండజాలరని ఉండడానికి వీలులేదని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి నేడు పత్రికా విలేకరులతో చాలా సరదాగా హుషారుగా మాట్లాడారు. ఈసారి మీరు మంత్రివర్గాన్ని దసరాపండుగా గాక, ఒక్కసారే ఏర్పాటు చేస్తారా అని అడగ్గా, కొత్త నాయకునికి ఆ విజ్ఞప్తి అందజేస్తామని ఆయన చమత్కరించారు.

పూవార్ వద్ద పోలీస్ కాల్పులు

త్రివేంద్రం, మార్చి 10: నేటి మధ్యాహ్నం త్రివేంద్రంజిల్లా పూవార్ ప్రాంతంలో మూకను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. వివరాలు ఇంకా అందలేదు.

రెండువర్గాల మధ్య సంఘర్షణ జరిగినందరిమిలా మార్చి 8 నుంచి ఇక్కడ 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేశారు.

ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన గుంపుపై పోలీసులు కాల్పులు జరిపినట్లు తొలివార్తల వల్ల తెలుస్తున్నది.

పోలీస్ కాల్పులలో గాయపడిన ఒక వ్యక్తి మరి కొందరితో కలిసి సమీపంలో వున్న సముద్రంలో దూకాడు.

ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా వుంది.

బంగ్లాదేశ్ వాస్తవికత

ప్రధాని షేక్ ముజిబ్ వివరణ

ఢాకా, మార్చి 10 : బంగ్లాదేశ్ వాస్తవికతను అధ్యక్షుడు నిక్సన్ ఆమోదించినా, ఆమోదించక పోయినా, బంగ్లాదేశ్ ఏర్పడి పోయిందని ప్రధాని షేక్ ముజిబుర్‌రహ్మాన్ నేడు అన్నారు.

ఇక్కడ తనను కలుసుకున్న అమెరికన్ సహాయక బృందం సభ్యులతో మాట్లాడుతూ శ్రీ రహ్మాన్ పై విధంగా అన్నారు.

ప్రసంగించే ఇదివరకే గుర్తింపబడిన బంగ్లాదేశ్ వాస్తవికతను ఏ శక్తికూడా కాదనజాలదని ఆయన అన్నారు. పెకింగ్ వాస్తవికతను గుర్తించడానికి అమెరికాకు 23 సంవత్సరాలు పట్టిందన్నారు.

బంగ్లాదేశ్‌లోని భిన్న సంస్కృతులు, సంప్రదాయాలుగల గిరిజన ప్రజలను గురించి ఈ బృందంలోని ఒక సభ్యుడు ప్రశ్నించగా, అమెరికాలోని నీగ్రోల విషయంలో వారు చేసినట్టు నేను యిక్కడ చేయను. ఏ మతానికి చెందినా, ఏ జాతికి చెందినా, ఏ సంప్రదాయానికి చెందినా, బంగ్లాదేశ్‌లోని వారందరికి సమాన హక్కులుంటాయి అని షేక్ ముజిబుర్ సమాధానం చెప్పారు.



రాష్ట్రంలో 155 స్థానాలకు నేడే ఫలితాల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 : ఆంధ్రప్రదేశ్‌లోని 270 నియోజకవర్గాల వోట్ల లెక్కింపు మార్చి 11, 12 తేదీలలో జరుగుతుంది.

మార్చి 11 న 155 నియోజక వర్గాలకు, మార్చి 12 న 115 నియోజక వర్గాలకు మొత్తం 186 కేంద్రాలు, 134 స్థలాలలో వోట్ల లెక్కింపు జరుగుతుంది.

రాష్ట్రంలో గల మొత్తం 288 నియోజక వర్గాలలో 17 నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. ఒక స్థానానికి ఒక క్రైస్తవుడ్ని గవర్నర్ నామినేట్ చేస్తారు.

తెలంగాణాలోని 101 నియోజక వర్గాల్లో 61 నియోజక వర్గాలకు మార్చి 11న, 32 నియోజక వర్గాలకు మార్చి 12 న మొత్తం 45 లెక్కింపు స్థలాలు, 58 లెక్కింపు కేంద్రాలలో వోట్ల లెక్కింపు జరుగుతుంది. మిగిలిన 8 నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఈ వరకే పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

మార్చి 11 న లెక్కింపు జరిగే నియోజక వర్గాల్లో ముఖాముఖి పోటీ జరిగిన 15 నియోజక వర్గాలున్నాయి. మార్చి 12న లెక్కింపు జరిగే నియోజక వర్గాల్లో ముఖాముఖి పోటీ జరిగిన నియోజక వర్గాలు 7 వున్నాయి.

ముఖాముఖి పోటీ ఎదుర్కొన్న అభ్యర్థులలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వున్నారు. శ్రీ ఇ. వి. పద్మనాభన్ ఆయనపై పోటీ చేశారు.

అడవుల మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ అచ్చంపేటలో శ్రీ పి. రాధాకృష్ణతోను, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి శ్రీ కె. భీమ్‌రావు ఆసిఫాబాద్‌లో శ్రీ సిద్ధంవాలితోను, పరిశ్రమల మంత్రి శ్రీ చొక్కారావు కరీంనగర్‌లో శ్రీ డి. ఆంజనేయులుతోను, శ్రీమతి ఈశ్వరీబాయ్ శ్రీ వై. ఎల్లయ్య (కాం)తోను, శ్రీ జైపాల్‌రెడ్డి ఎన్. టి. పి. ఎన్. నాయకుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డితో కల్వకుర్తిలోను, శ్రీ చిన్న కృష్ణారెడ్డి మిర్యాలగుడాలో శ్రీ సీతారామయ్యతోను, శ్రీ పాండెం కోటయ్య నర్సంపేటలో శ్రీ మధికలిసి వెంకార్‌తోను, శ్రీ జె. జనార్దనరెడ్డి మహబూబాబాద్‌లో శ్రీ టి. సత్యనారాయణరావుతోను, శ్రీమతి ఎన్. విమలాదేవి చెన్నూరులో శ్రీ సి. హెచ్. సత్యనారాయణరావుతోను శ్రీ వి. వెంకటేశ్వరరావు మెట్టపల్లిలో శ్రీ వెంకటేశ్వరరావుతోను శ్రీ వెంకటరెడ్డి నారాయణ కేడ్‌లో శ్రీ శివశంకరరావుతోను, శ్రీ కె. రామరెడ్డి పరిణిలో శ్రీ అనంతరెడ్డితోను ముఖాముఖి పోటీ ఎదుర్కొన్నారు. ఈ నియోజక వర్గాల వోట్ల లెక్కింపు మార్చి 11 న జరుగుతుంది.

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు జనసంఘం అభ్యర్థి శ్రీ సి. హెచ్. లక్ష్మయ్యతో ముఖాముఖి పోటీ ఎదుర్కొన్న లక్కెట్టిపేట నియోజకవర్గంలో వోట్ల లెక్కింపు మార్చి 12న జరుగుతుంది.

వాగర్ కర్నూలు, పమర్తి ఇబ్రహీం పట్నం, దొమ్మాట్, కమలాపురం, మధిర నియోజకవర్గం వోట్ల లెక్కింపు మార్చి 12 న జరుగుతుంది. కమలాపురంలో మాజీ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి శ్రీ పి. జనార్దనరెడ్డితో ముఖాముఖి పోటీ ఎదుర్కొన్నారు.

భారత్ రాగి ఉత్పత్తి సంస్థ కేంద్రం స్వాధీనం

(1 వ కాలం తరువాయి)

న్యూఢిల్లీ, మార్చి 10 : కలకత్తాలోని ఒక ప్రయోజేటు సంస్థ అయిన ఇండియన్ కాపర్ కార్పొరేషన్‌ను కేంద్ర ప్రభుత్వం నేడు స్వాధీనం చేసుకున్నది.

ప్రస్తుతం దేశంలో రాగి ఉత్పత్తి చేసే ఏకైక సంస్థ అయిన ఈ కార్పొరేషన్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటూ ఒక ఆర్డినెన్స్ ప్రకటించింది. బిహార్‌లోని సింగ్‌భమ్ జిల్లాలోని గూర్బూనీ, మాలాంజ్‌ఖండ్ గనులను ఈ సంస్థ నిర్వహిస్తున్నది.

గూర్బా ఢిల్లీ వెళ్లిన తెలంగాణా నాయకుల బృందం ఆంధ్రుల ప్రతిష్టను పెంచదనీ, ఇది తగిన పని కాదనీ మాజీ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఇవాళ ఒక ప్రకటనలో తెలిపారు.

నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలిత్పు ఈ సమస్యను బజారులోకి లాగడం మర్యాద కాదని కూడా శ్రీ రాజు చెప్పారు. (పి. టి. ఐ.)

అధికారం కోసం జనసంఘం మార్క్సిస్టులతో కాంగ్రెస్ పోటీ

10 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికలు నేడే పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 10 : దేశంలోని వివిధ రాష్ట్రాల శాసన సభలకు ప్రారంభమైన ఎన్నికల తుది ఘట్టం శనివారం నేడు జరుగనున్నది. ఈ తుది ఘట్టంలో అధికారంగోసం కాంగ్రెస్ పార్టీకి, మార్క్సిస్టు పార్టీ జనసంఘంలకు మధ్య తీవ్రమైన పోటీ జరుగనున్నది.

రేపు మొత్తం 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోను 1008 శాసన సభ స్థానాలకు పోలింగ్ జరగనున్నది.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కమ్యూనిటీ నుంచి జనసంఘాన్ని వెదర నడపడం, మధ్యప్రదేశ్‌లో ఆ పార్టీ అధికారంలోకి రాకుండా చేయడం కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకమైనవిగా భావించబడుతున్నది.

ఢిల్లీ మెట్రో పాలిటన్ కమ్యూనిటీలోని— మొత్తం 56 స్థానాలకు రేపే పోలింగ్ జరగనున్నది. కాగా మధ్యప్రదేశ్‌లో పోలింగ్ జరగనుంది రెండవసారి. ఇదే ఆఖరుసారి కూడా.

బెంగాల్లో

పశ్చిమ బెంగాల్‌లో రేపు మొత్తం 280 శాసనసభా స్థానాలకు పోలింగ్ జరగనున్నది. గడచిన ఆరు సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్ శాసనసభకు ఎన్నికలు జరగడం యిది నాలుగవసారి.

ఉత్తరాన డార్జిలింగ్ నుంచి దక్షిణాన 24 పరగణాల జిల్లా వరకు గల 16 పైగా జిల్లాలలో గల 2,27,01,070 మంది వోటర్లు రేపు పోలింగ్‌లో పాల్గొననున్నారు. మొత్తం 833 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకత్వాన గల ప్రగతిశీలక ప్రజాస్వామిక సంఘటన, మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల వామపక్ష సంఘటన మధ్య ప్రధానంగా పోటీ జరుగుతున్నది.

రాష్ట్రంలో ప్రశాంతంగా పోలింగ్ జరగడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం గట్టి బందోబస్తు చర్యలు గైకొన్నది. వివిధ స్థానాలలో స్థైర్యం మద్దతుగా నిలిచింది. అన్ని జిల్లాలలోను స్థైర్యం లోజకు వంద గస్తీలు కొప్పున నిర్వహిస్తున్నది.

కిందటి సంవత్సరం రాష్ట్ర శాసన సభకు మధ్యంతర ఎన్నికలు జీవనదుల దర్యాప్తుకాండ, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాకు అధ్యక్షుడు శ్రీ ప్రేమంతకుమార్ బసు హత్యగ్గురు అభ్యర్థుల హత్య మొదలైన సంఘటనల మధ్య జరగగా, ఈసారి మరింత ప్రశాంతమైన వాతావరణంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.

కాంగ్రెస్ పి. పి. ఐ. లతో కూడిన ప్రగతిశీలక ప్రజాస్వామిక సంఘటన పుష్కలమైన మెజారిటీతో సాధించడానికి తీవ్రంగా కృషి చేయవలసి ఉంటుంది. కూచ్‌బిహార్, బల్రాంపూర్, పశ్చిమ దినాజపూర్, కలకత్తా, నిడ్డపూర్, పురులియా జిల్లాలలోని 99 స్థానాల్లో 81 స్థానాలను తిరిగి సాధించుకోవడంలో పాటు, మార్క్సిస్టులకు బలమైన స్థానరాలయిన వాడియా, 24 పరగణాలు, హావురా, హుగ్లీ, బంకురా, బర్ద్వాన్, బీర్‌భూమ్ జిల్లాల్లో చెప్పుకోదగ్గంత విజయాలను కూడా ప్రగతిశీలక సంఘటన సాధించుకోవలసి ఉంటుంది. ఈ జిల్లాల్లోని 148 స్థానాల్లో 99 స్థానాలను 1971 ఎన్నికల్లో మార్క్సిస్టు పార్టీ, దాని ప్రస్తుత మిత్రపక్షాలు సాధించుకున్నాయి.

33 స్థానాలు గల డార్జిలింగ్, మాల్దా, మురిషీదాబాద్, జిల్లాల్లో గూర్ఖాలీగ్, ముస్లింలీగ్‌ల ప్రతిపాదనను కాంగ్రెస్‌పార్టీ, మార్క్సిస్టు పార్టీ ఎదుర్కొనవలసి ఉంటుంది.

గత శాసన సభలోని దాదాపు 259 మంది సభ్యులు ఈ సారి తిరిగి పోటీ చేస్తున్నారు. వీరిలో శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వాన గల విప్లవ మంత్రివర్గంలోని 25 మంది మంత్రులున్నారు. శ్రీ అజయ్‌ముఖర్జీ తమ స్వంత నియోజక వర్గమైన తామ్‌లుక్‌లో మార్క్సిస్టు, సంస్థాకాంగ్రెస్ అభ్యర్థులతో ముక్కోణపు పోటీలో ఉన్నారు.

శ్రీ బిజయ్‌సింగ్‌నహార్ కౌజాబార్(కలకత్తా) ముఖాముఖి పోటీని, శ్రీ తరుణ్‌కాంతిఘోష్, హబ్రా(24 పరగణాలు)లో చతుర్ముఖ పోటీని, డాక్టర్ జైనల్ ఆబెదిన్ ఇతహార్ (పశ్చిమ దినాజపూర్)లో ముఖాముఖి పోటీని ఎదుర్కొంటున్నారు.

పశ్చిమ బెంగాల్ పి. పి. ఐ. అధ్యక్షుడు శ్రీఅబ్దుల్‌సత్తార్‌లాల్‌గోలా(మురిదాబాద్‌లో) మార్క్సిస్టు, ముస్లింలీగ్, ఇండిపెండెంట్ అభ్యర్థులతో చతుర్ముఖ పోటీ ఎదుర్కొంటున్నారు.

—o:c—

ఆఖరు రోజు పోలింగ్ డైరీ

న్యూఢిల్లీ, మార్చి 10 : శనివారంనాడు 10 రాష్ట్రాలలోనూ రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోనూ శాసనసభలకు చెందిన మొత్తం 1008 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరుగుతున్న పోలింగ్ కార్యక్రమంలో ఇదే ఆఖరిది.

శనివారం జరిగే పోలింగ్ కార్యక్రమం వివరాలు:—

రాష్ట్రాలు	మొత్తం సీట్లు	పోలింగ్ జరిగే నియోజక వర్గాలు
అస్సాం	114	44
బీహార్	318	73
జమ్ము—కాశ్మీర్	75	46
మధ్యప్రదేశ్	296	145
మణిపూర్	60	40
రాజస్థాన్	184	50
హర్యానా	81	81
పంజాబ్	104	103
త్రిపుర	60	60
పశ్చిమబెంగాలు	280	280
ఢిల్లీ	56	56
గోవా	30	30

1590 క్వింటాల్సు ధాన్యం, బియ్యం నెల్లూరులో స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 : నెల్లూరులోని ధనల్క్ష్మి రైసు మిల్లు పై నిఘా విభాగం అధికారులు బుధవారంనాడు ఆకస్మికంగా దాడి జరిపి, రు. 2.2 లక్షల విలువయిన 1590 క్వింటాలుల ధాన్యం, బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

స్టాక్ రిజిస్టరు, మరికొన్ని ముఖ్యమైన రికార్డులు మిల్లులో సక్రమంగా ఉంచబడడం లేదు.

నెల్లూరు జిల్లా నుంచి వ్యవహరించే అంతర్ రాష్ట్ర దొంగ రవాణా దార్లకు ఈ మిల్లు బియ్యం సప్లయి చేస్తున్నదని నిఘా విభాగం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురువాధరావు నేడిక్కడ తెలియజేశారు.

ఈ సందర్భంలో మిల్లులోని భాగస్వాములలో ఒకరిని అరెస్టు చేసి, ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల డీలర్ల లైసెన్సింగ్ ఉత్తర్వు, అత్యవసర వస్తువుల చట్టాన్ని అనేక రీతుల ఉల్లంఘించినట్లు కేసు నమోదు చేయటం జరిగింది.

ఆస్తిని జప్తు చేయటానికి కూడా చర్యలు గైకొనబడుతున్నది.

318 కోట్ల డాలర్ల అమెరికా విదేశీ సహాయం

బిల్లుకు అధ్యక్షుడు నిక్సన్ ఆమోదం

వాషింగ్టన్, మార్చి 10 : విదేశాలకు ఆర్థిక, సైనిక సహాయం, కొన్ని ఇతర కార్యక్రమాల నిర్వహణకు 318,943700 అమెరికన్ డాలర్లు కేటాయింపు చేసే విదేశీ సహాయం బిల్లుపై అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న సంతకం చేశారు.

ఈక్వెడార్‌కు నిధులను ఈ బిల్లు నిషేధిస్తున్నది. ఆ దేశానికి చెందిన నౌకాదళం అమెరికన్ పడవలను పట్టుకున్నందున అమెరికన్ కాంగ్రెసు ఆందోళనను ఈ చర్య ప్రతిబింబిస్తున్నది. అయితే అమెరికా శ్రేయస్సు దృష్ట్యా ఆ దేశానికి అమెరికా సహాయం కొనసాగించడం అవసరమని అమెరికన్ అధ్యక్షుడు భావిస్తే అప్పుడు ఆ నిషేధాన్ని తొలగించేందుకు ఆయనకు అధికారం ఇవ్వబడింది.

జూన్ 30తో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి శ్రీ నిక్సన్ ప్రభుత్వం కోరిన మొత్తం కంటే 11531980001 డాలర్లు తక్కువగా ఈ బిల్లులో కేటాయింపు జరిగింది. అయితే గత సంవత్సరం కంటే ఇది 5054 లక్షల డాలర్లు ఎక్కువ.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహాయం బడ్జెట్‌లో కోరిన దానికి 5380 లక్షల డాలర్లు కోత విధించారు. అంతరాలాతీయ భద్రత సహాయం 5296 లక్షల డాలర్లు తగ్గించారు.

నీటి తీర్వ విధింపు పద్ధతుల పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వంచే సంఘం నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10 : నీటి పారుదలకు సంబంధించిన ప్రభుత్వ వనరుల నుంచి నీరు సరఫరాపై రుసుముల విధింపు విషయంలో ప్రస్తుతం అమలులోవున్న పద్ధతులను సమీక్షించడానికి శ్రీ కె. ఎన్. అనంతరామన్, ఐ. పి. ఎస్. (రిటైర్డ్) అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

ప్రభుత్వ వనరుల నుంచి నీటి సరఫరాపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రుసుముల విధింపునకు అనుసరించబడుతున్న సూత్రాలు, పద్ధతులను మాగాణి భూములపై సమీకృత పన్ను విధింపుస్థానే భూమి శిస్తుకాక విడిగా నీటితీరువ విధింపు ప్రవేశపెట్టడానికి గల అవకాశాలు, విభిన్నమైన నీటి తీరువల క్రింద నీటి తీరువ విధింపు స్థానే సంపన్నవనరుల స్వభావానికి సంబంధించిన నిర్ణీత నీటితీరువ ప్రవేశ పెట్టడానికి గల అవకాశాలను సంఘం పరిశీలిస్తుంది.

వివిధ నీటి వనరుల క్రింద వివిధ పంటలకు నీటి సరఫరాపై ప్రస్తుతం విధించబడుతున్న రేట్లు, పరిమాణం పరిశీలించి, నీటివనరుల నిర్మాణానికి, మరమ్మతులకు, నిర్వహణకు ప్రస్తుతం అవుతున్న ఖర్చు, నీటి వనరుల క్రింద జరిగే సాగులో లాభసాటితనం రెండవ, మూడవ పంటలపై కూడా మొదటి పంటతో సమానంగా రుసుము విధింపునకు గల అవకాశాలను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నీటి సరఫరాపై సుంకం విధింపునకు అనుసరించబడుతున్న సూత్రాలు, పద్ధతుల ప్రాథమిక పరిశీలన అనంతరం ఈ సంఘం ఈ విషయంలో ఆసక్తిగల వ్యక్తులు, సంస్థల నుంచి సమాధానాలు రాబట్టడానికి యిప్పుడు ఒక ప్రశ్నావళిని జారీ చేసింది. ఈ ప్రశ్నావళి ప్రతులను జిల్లా కలెక్టర్ల నుంచి గాని, కార్యదర్శి, ఇరిగేషన్‌కమిటీ, రెవిన్యూశాఖ, హైదరాబాద్—22 అన్న చిరునామా నుంచి గాని పొందవచ్చును. ప్రశ్నావళికి సమాధానాలిచ్చే అధికారులు, సంస్థలు, వ్యక్తులు ప్రశ్నావళికు జవాబుగా యిచ్చే సమాచారాన్ని ప్రశ్నావళిలో పేర్కొన్న ఖాళీలోనే వ్రాయాలని, అదనపు సమాచారాన్ని వేరు వెంబరు సూచిస్తూ వేరే కాగితం మీద వ్రాసి యివ్వవచ్చునని తెలియ జేయబడింది.

జవాబులు వ్రాయబడిన ప్రశ్నావళిని ఇరిగేషన్ కమిటీ కార్యదర్శికి ఏప్రిల్ 15 నాటికల్లా పంపవచ్చు. సంఘం పరిశీలనాంశాలు, ప్రశ్నావళిలో అదనంగా చేర్చదగు అంశాలను గురించి ప్రజలు, సంస్థలు విజ్ఞప్తులు పంపుకోవచ్చును.

ప్రశ్నావళికి జవాబులు వ్రాసి, విలువైన సూచనలు చేసి సహకరించవలసిందని ప్రజలను సంఘం కోరింది. సంఘం వివిధ జిల్లాలను పర్యటించినప్పుడు ప్రజలు తమ విజ్ఞప్తులు తెలిపితే సంతోషంగా సంఘం వాటిని స్వీకరిస్తుంది. సంఘం పర్యటన కార్యక్రమం తగు సమయంలో పత్రికలలో ప్రకటించబడుతుంది.



బంగ్లాదేశ్‌కు గుర్తింపు : అమెరికా సెనెట్ ఉపసంఘం సిఫారసు

వాషింగ్టన్, మార్చి 10 : బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందిగా అమెరికా ప్రభుత్వాన్ని కోరేబిల్లును సెనెట్ విదేశీ వ్యవహారాలసంఘం నిన్న ఆమోదించింది.

ఈ బిల్లు ఇప్పుడు సెనెట్ పరిశీలనకు వెడుతుంది. బంగ్లాదేశ్‌ను అమెరికా త్వరితంగా గుర్తించడానికి ఈ తీర్మానం దోహదించగలదని ఆశిస్తున్నామని డెమొక్రాట్ సెనెటర్ ఫ్రాంక్ చర్చ్ అన్నారు.

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా అధ్యక్షుడు నిక్సన్ గుర్తించాలని కాంగ్రెసు అభిప్రాయపడుతుందని బిల్లులో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌కు అమెరికా గుర్తింపు గురించి సెనెట్‌లో విస్తృత మయిన సానుభూతి అవగాహన వున్నదన్న భావాన్ని వ్యక్తం చేయడానికి ఈ తీర్మానం ఒకసా

ఆంధ్రసచిత్రవారపత్రిక చదవండి!

వేలం ప్రకటన

[illegible] & కంపా [illegible] బ్రోకర్ నెం. 8/[illegible], బజారు వీధి, తిరుపతి లైసెన్స్ నెం. [illegible]/70—71 విరివద్ద కుదువ వుంచిన [illegible] పోయినప్పటికిన్ని వారసు తీసుకో [illegible] తిరుపతి అడ్రస్ సంధు [illegible] 126 మిద్దెపైన 18.3.72 తేది ఉద [illegible] 10 గం.కు బహిరంగ వేలం చేయబడును.

సంతకం శ్రీరాములు సెట్టి, [illegible] అనుమతించిన యేలందారు. 12—6—144. బజారు వీధి, చిత్తూరు.

26th Draw
Rajasthan
STATE LOTTERIES
రాజస్థాన్ రాష్ట్ర లాటరీలు
డ్రా తేది: 8—3—1972
1వ బహుమతి రు. 3,000/—
D 271865
రు. 500 చొప్పున 4 బహుమతులు
E 002268 A 216945
B 011447 C 271519
ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కటికి రు. 50 చొప్పున కన్సోలేషన్ ప్రైజులు
డిస్ట్రిక్టర్, స్కూల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్. జైపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తహజారు మరియు భవనముల శాఖ

టెండరు నోటీసు నెం. 32/D4/71

[illegible] చేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిన రిజిస్టరు కాబడిన సివిల్ [illegible] కాంట్రాక్టర్లనుండి ఈ దిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద [illegible] రిజి [illegible] కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల మూవరింటెండింగు ఇంజనీరు, [illegible] కడపలో యున్న వారి ఆఫీసులో 15—4—72 తేది సాయంత్రము 3—00 [illegible] తీసికొనబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రము 3 గం. 30 ని. లకు రహదార్లు భవనముల [illegible] టెండరింగు ఇంజనీరువారుగాని, వారిచే నియమితులైన వారిచేగాని తెరువబడును.

ధరావత్తు లేక గాని, ఆలస్యముగా గాని వచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావత్తు పైకథితాదు స్టేటుబ్యాంకులోగాని, ఇండియా స్టేటుబ్యాంకులోగాని ఇందుకు సంబంధించిన రహదార్లు, భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జతపరచవలెను. క్రింద [illegible] పేర్కొనబడిన క్రమాన్నులు అమోదింపబడును. ధరావత్తు నోట్లు చెక్కుల రూపములోగాని, [illegible] రూపములోగాని, తక్కువ మొత్తము డిపాజిట్లుగాని టెండర్లుతో జతపరచిన [illegible] తిరస్కరింపబడును.

టెండర్లు వారిచేట్లు అంతేలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి అంశము మొత్తము కనపరచవలెను.

అతరావు పన్ను సర్టిఫికెట్లు టెండరుకు జతపరచ వలెను. టెండరు ఫారములు [illegible] దరఖాస్తులు 4—4—72 తేదివరకు తీసికొనబడును. అట్టి దరఖాస్తులకు, [illegible] ఫారములు రహదార్లు, భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసు 7—4—72 వ తేది నుండి 11—4—72 వ తేది వరకు పనిచేయు కాలములో [illegible] వారుణు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తము [illegible] రెమిటెన్సు పి. డబ్ల్యు. (ఆర్&బి) రెమిటెన్సు, III అదర్ రెమిటెన్సు పొద్దుకు [illegible], భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారం దరఖాస్తుకు తప్పక జతపరచవలెను. లేని యెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. [illegible] మొత్తము ఏ పందరృములోనైనను వాపసు ఇవ్వబడదు. ఏ కారణముచేతకాని ఒక టెండరు [illegible] లేక అన్ని టెండర్లుగాని త్రోసివేయుటకు రహదార్లు, భవనముల సూపరింటెండింగు ఇంజనీరు పాక్షు కల్గియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టు ద్వారా పంపబడవు.

క్రమ నెం.	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కట్టవలసిన మొత్తము	టెండరు ఫారము + వ్యాట్	కాంట్రాక్టు కాలము	టెండరు అమ్మే తేది	టెండర్లు తెరువు తేది	పనిపూర్తి కాలము
1.	పోలీస్ క్వార్టర్స్ రోడ్డు పై కి.మీ. 114.8 నుండి 115.6 (మై. 71/3—7) లోని పాడిడిపర్చవున్న పెన్నా ఉపనదిపై బ్రిడ్జికి గుర్తి పైపు అప్రోచ్ రోడ్డు వేయుట.	రు. 9,000	రు. అనాతమరం 51.50	9 నెలలు	1 నుండి III తరగతులు				

(సం). టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిలు, కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు యింజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 8684/71-14/80/62

రాజేంద్రగూడెం మండినీటి సరఫరా పథకము స్టేజి 1 క్రింద ఈ దిగువ నుదహరించిన పనికి సీల్డు టెండర్లు లంపం కంట్రాక్టు మీద (కె) రిజిస్టర్డు కంట్రాక్టర్ల దగ్గరనుండి సూపరింటెండింగు యింజనీరు (పి. హెచ్) విశాఖపట్టణము—6 వారిచే తేది 7—4—72 సాయంత్రము 3—30 గంటల వరకు తీసికొనబడి, అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున సూపరింటెండింగు యింజనీరు వారిచేగాని, వారి పర్సనలు అసిస్టెంటుచేతకాని తెరువబడును.

క్రమ నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ఫారము ఖరీదు	టెండరు దరఖాస్తు అమ్మకానికి తేది	టెండరు దరఖాస్తు స్వీకరించే తేది	టెండర్లు తెరువు తేది	పనిపూర్తి కాలము
1	4.4 ఎమ్.జి.డి (6.36 ఎమ్.జి.డి) రేపిడ్ గ్రేవిటీ ఫిల్టరేషను ప్లాంటు, మెకానికలు యిక్విప్‌మెంటు, కెమికల్ డోసేజి, గేస్ ఫ్లష్ మిక్సింగు, ఫ్లాక్యులేషను, క్లారిఫికేషను, రేపిడు గ్రేవిటీ ఫిల్టర్సు, డిజిన్ ఫెక్షన్ వాష్ వాటరు యూనిట్సు, మరియు వాష్ వాటరు లిఫ్టింగు పంపు మొదలగువానితో సివిలు వర్కులు కట్టుటతోపాటు సప్లయి, డెలివరీ, ఎరక్షను చేయుట (20% రోజరు లోడింగు కెపాసిటీతో)	12,500	12.36 (సంవత్సరపు రూపాయలు)	7—3—72	4—4—72	7—4—72	15 మాసములు

టెండరు షెడ్యూల్సు, డాక్యుమెంట్లు ఈ దిగువ పంతకముదారుని ఆఫీసునుండి పైన పేర్కొనబడిన తేదీలలో పొందవచ్చును. ఇందుకుగాను టెండర్లు పెట్టగోరువారు పైన తెలిపిన పనివిని షెడ్యూలు ఖరీదుని విడివర్చబడిన డిమాండు డ్రాఫ్టుగా లేక "పి.డబ్ల్యు.,3 వో.ఆర్." అక్కౌంటు క్రింద ఎగ్జిక్యూటివు యింజనీరు (పి హెచ్) రాజమండ్రి వారి జమకు చెల్లించి సదరు చలానాను, టెండరు షెడ్యూల్సు, ప్లాన్లు సప్లయికిగాను పెట్టుకొను దరఖాస్తుతో జతపరచి ఈ దిగువ పంతకముదారు ఆఫీసునకు 4—4—72లోపల చేరులాగున పంపవలెను. టెండరు షెడ్యూల్సు పోస్టుద్వారా పొందగోరువారు రూ. 5—50 ల స్టాంపులతో (బంగ్లాదేశ్ స్టాంపులతోకలిపి) తమ అడ్రసుగల 25 సెం.మీ × 50 సెం.మీ సైజు గల కవరుగూడ దరఖాస్తుతో జతపరచవలెను. ఏ విధమైన పోస్టులు డిపోకుండా ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

షరతులు: 1. టెండరు షెడ్యూల్సు ఖరీదు ఏ పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.
2. జి.వో. నంబరు 1077 పి.డబ్ల్యు.డి తేది 10—7—67 ప్రకారము 3 వ తరగతికిగాని లేక అందుకు పైగాను నమోదు చేయబడినవారు మాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు. ఇంతకుపూర్వము జి. వో. నంబరు 1077 పి.డబ్ల్యు.డి., తేది 10—7—67 ప్రకారము రిజిస్టరు చేయబడినవారు తగు రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి, నమోదు చేయించుకోవలసియున్నది. రిజిస్ట్రేషను తెలుపు యొక్క కాపీ నొకదానిని టెండరుతో జతపరుచవలెను.

(సం) వి. వి. ఆర్. శంకర్,
సూపరింటెండింగు యింజనీరు (పి.శా.హె)
విశాఖపట్నము.

మరణము

కీ. శే. దివాన్ బహదూర్ సి. రంగనాయకులు, జిల్లా జడ్జిగారి భార్య శ్రీమతి కనకపల్లి చిరంజీవమ్మ తమ 102 వ ఏట కుమారుడు డాక్టరు సి. హనుమంతరావు, మెడికల్ హాలుగారి స్వగృహములో 7—3—1972 తేదీన దివంగతులు అయినారు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక.

ఘంటసాల గ్రామపంచాయతి

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, దివితాలూకా, ఘంటసాల గ్రామపంచాయితీకి 1972—73వ సం. మునకు కావలసిన ఈ దిగువ చూపిన స్టేషనరీ, వీధి దీపముల బల్బులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ పంతకముచేసినవారికే 14—3—72వ తేదీ మధ్యాహ్నం గం. 4—00 వరకు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం గం. 4—30లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేయు వేళలందు తెలుసుకొనవచ్చును. ధరావత్తు లేని టెండర్లు తీసుకొనబడవు.

వ.నెం.	సామానుల వివరం	ధరావత్తు
1.	స్టేషనరీ	రు. 50
2.	40 వాట్స్ జి ఇ సి, పిలిప్స్ లేక బెంగాలు స్కూల్ బల్బులు 350 నెం.	రు. 50
3.	40 వాట్స్ 4 అ. పొడవు ట్యూబులు, పైన ఉదహరించిన కంపెనీలవి— 76 నెం.	రు. 50

(సం.) కె. అప్పారావు,
కార్యనిర్వాహక అధికారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

(ప్రజాపనుల శాఖ)

(ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ కాలువలసర్కిలు, లింగంగుంట్ల టెండరునోటీసు నెంబరు 2/71—72

పెదకొదమగుండ్ల వద్ద నాగులేరుకు అడ్డముగా అండర్ వెంటెడ్ కాజవే (Under vented causway) కట్టుటకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడుతేది 4—4—1972 సాయంత్రము 4 గంటల వరకు పొడిగింపబడినది.

టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు తేది. 28—3—1972 వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూల్సు తేది 31—3—72 వరకు పొందవచ్చును.

టెండరు నోటీసునెంబరు 2/71—72 లోగల ఇతర నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.

(సం.) డి. సత్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీర్.
లింగంగుంట్ల, తేది 29—2—72.

భూమి అమ్మకము

విజయవాడ, ఆంధ్ర సిమెంట్స్ ఆవరణలో, నున్నకు వెళ్లు మెయిన్‌రోడ్డును ఆనుకొని ఉన్న మామిడి తోటలో ఇండ్లస్థలములు విక్రయించబడును. ఆసక్తిగల పార్టీలు చ. గ. 1కి రేటును తెలుపుతూ ఆఫర్లను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్, విజయవాడ—3 వారికి వ్రాయవచ్చును.

EDUCATIONAL

ACCOUNT TEST (Andhra Pradesh). Special and Departmental Tests Postal Tution offered. Summaries and previous years' Questions / Answers available. Prospectusfree. Apply ACCOUNT TEST INSTITUTE, Post Box No 760, Madras-8.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

నోటిఫికేషన్

డిస్ట్రిక్టు సోల్జర్సు, సైలర్సు మరియు ఏర్‌మెన్ బోర్డునకు గ్రేడ్ I & II శిక్షకులకు ఉద్యోగములకు నలపరిగా రిక్రూట్‌మెంటు జరుపుటకై కమిషన్ ఆఫీసునందు తేది 28—1—1972 లోగా దరఖాస్తులు దాఖలు చేసుకొనగోరుచూ దినపత్రికలలోను / తేది 30—12—1971 తేదీగల గజిట్‌నందు లోగడ ప్రకటింపబడినది. ఇప్పుడు యీ ప్రకటనద్వారా సదరు తేదిని 24—3—1972 సా: 5 గంటలవరకు పొడిగింపబడినది. కాబట్టి పరిశీలన విధానములో పంపగోరిన సర్టిఫికేటు దస్తావేజులనుకూడా ఈ కమిషన్ వారి ఆఫీసునకు తేది24—3—1972సా:5 గంటలలోగా చేరునట్లు పంపగోరడమైనది.

చిత్తూరు జిల్లా పరిషత్

టెండరు నోటీసు

చిత్తూరు, కైలు స్టేషనుమండి, చిత్తూరు జిల్లా పరిషత్ ఆఫీసువందలి స్టేటువేర్ హౌసింగ్ కార్పొరేషనుకు మరియు చిత్తూరు సామిరెడ్డి పీఠిలో గల అడ్డెగిడ్డంగిలోన్నీ అచ్చటి నుండి జిల్లాలోగల వివిధ పంచాయతి సమితులకున్నూ (కోఆపుడ్ కమాడిటీస్) రవాణా పనులు, ఆయా గిడ్డంగులలో లోడింగు, అన్‌లోడింగు మరియు పేర్చి పెట్టు పనులతోపాటు చేయుటకు లారీ యజమానుల మండి తేది 20—3—1972 సా: 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇందుకు సంబంధించిన టెండరు పత్రములు కావలసిన వారు చిత్తూరు జిల్లా పరిషత్ ఆఫీసునుండి సెట్టు ఒకటికి రూ. 2—05 వంతున "చిత్తూరు పరిషత్ ఎడ్యుకేషన్ ఫండు" నకు జమకట్టబడిన చలానా రూపములో చెల్లించి, పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు తేది 13—3—1972 మండి 20.3.1972వ తేది మ. 1 గంటవరకు చిత్తూరు పరిషత్ ఆఫీసునందు విక్రయింపబడును. దాఖలైన టెండర్లు తేది 20—3—1972 సా: 4—30 గంటలకు టెండర్లు సమక్షమున లేక ఆ సమయములో హాజరైయున్న వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

చిత్తూరు. తేది4.3.72 } ఎం. ఏ. వహాబ్, శ్రీకటరీ, జిల్లా పరిషత్.

స్పెషల్ ఫారెస్ట్ డివిజన్, చంద్రపూరు

అమ్మకపు నోటీసు

అడవుల్లో డిపోవద్ద 1972 జనవరి 27, 28 తేదీలలో జరిగిన అమ్మకములలో మిగిలి పోయిన అమ్మకములుకాని కలపను తిరిగి 1972 మార్చి 28, 29 తేదీలలో ఉ. 11 గంటల నుంచి క్రొత్త అడవుల్లో డిపోవద్ద బహిరంగవేలములో విక్రయించెదరు.

వ. నెం.	వివరములు	డిపో	సుమారు పరిమాణము
1.	డిపో లాట్లలో గ్రుండటి టేకు దుంగలు.	న్యూ అడవుల్లి	34 ఘ. మీ
2.	డిపోలాట్లలో వేలురకపు ఇంజలి.	—డిటో—	1579 ఘ. మీ.
3.	టేకు దూలములు.	—డిటో—	3697 నెంబర్లు

కె. ఎన్. కిస్త్రి,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
స్పెషల్ ఫారెస్టు డివిజన్, చంద్రపూరు

Cop. 918/72.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియ పర్చిన బటములను సరఫరా చేయుటకు, సీలువేసిన టెండర్లను, ఆయా బటముల కెదురుగా తెలిపిన తేదీలలో పర్చేస్ ఆఫీసర్ (ఎం. ఎల్), పీపీఎస్ ఆర్ టీసీ., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారిచే స్వీకరించబడును.

వ. నెం	వివరములు	యూనిట్	సుమారు పరిమాణం	ముగింపు తేది
1.	Clayton wright Rubber Section for tixing 6mm (¼") thick glass	meters	23000	11-4-1972
2	Copper Tubing of sizes	Kgs.	1,555	11-4-1972

పూర్తి వివరములు గల ఖాళీ టెండరు ఫారములను ఒక్కొక్కటికి రు 5—00 (ఐదు రూపాయలు) వంతున లాభముగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి పర్చేస్ ఆఫీసర్ (ఎం. ఎల్) వారి నుండి పొందవచ్చును. టెండరర్లు ధరావతు క్రింద రు 1000 లను డిపాజిటు చేయవలెను. (తిరిగి యివ్వబడును) ఈ డబ్బును లాభముగా లేక డిమాండు డ్రాఫ్టుద్వారా చీఫ్ అకవుంట్సు ఆఫీసరు, పీ. పీ. ఎస్. ఆర్. టీ. సీ., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి పేర్ల చెల్లించవలెను. సదరు డ్రాఫ్టు లేక, క్యాష్ సీదు టెండరుతోపాటు జతపర్చి పంపవలెను. ఆ విధంగా జత పర్చని టెండర్లు పరిశీలింపబడవు.

టెండర్లు పైన ఆయా బటముల కెదురుగా తెలిపిన తేదీలలో మ. 2—30 గంటల వరకు తీసుకొని, అదేరోజు మ. 3 గంటలకు తెరవబడును.

ముషీరాబాద్, హైదరాబాద్. } జనరల్ మేనేజరు.

సింప్సన్ సంస్థల కార్మిక సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి దర్యాప్తు

కేంద్ర కార్మికమంత్రి ఖాదిల్కార్ సూచన :

రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితిపట్ల ఆందోళన

మద్రాసు, మార్చి 10 : సింప్సన్ గ్రూపు సంస్థల్లోని కార్మికుల సమస్య గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా పరిశీలన జరపాలని కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నిన్న ఇక్కడ సూచించారు.

ప్రస్తుత పరిస్థితికి దారి తీసిన సంఘటనల గురించి లక్ష్యపెట్టకుండా కూడినమదింపు చేయడానికి వీలుగా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధికి తాను ఈ సూచన కావించానని శ్రీ ఖాదిల్కార్ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆటోమొబైల్ పరిశ్రమకు కావలసిన ముఖ్యమైన విడిభాగాలను, రక్షణ పరికరాలను ఉత్పత్తిచేసే సింప్సన్ గ్రూపు పరిశ్రమలలో పోటీ కార్మిక యూనియన్ మధ్య దవుర్జన్యం చెలరేగిన ఫలితంగా ఉత్పత్తికి తీరని విఘాతం కలిగింది. 15 రోజుల క్రితమే ఈ పరిశ్రమలను మూసివేశారు.

సింప్సన్ సమస్య చిక్కులతో కూడినదని శ్రీ ఖాదిల్కార్ అన్నారు. కార్మికుల వ్యవహారాలలో తలదూర్చిన బయటి శక్తులనుంచి కార్మికుల ఉద్యోగ పరిస్థితులకు సంబంధించిన సమస్యలను వేరుపరచడంలో తమ మంత్రిత్వశాఖకు చెందిన సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాధికారుల కూలంకష పరిశీలన దోహదించగలదని, రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లయితే బయటి శక్తులను అణచివేయడంలో కేంద్రం సాయపడగలదని ఆయన చెప్పారు.

శ్రీ ఖాదిల్కార్ గత రెండు రోజులుగా కార్మిక నాయకులతోను, తమిళనాడు ముఖ్యమంత్రితోను, కార్మిక మంత్రితోను, సింప్సన్ గ్రూపు యాజమాన్యంతోను పలుపిడతలు చర్చలు జరిపారు.

పరిశ్రమలు తిరిగి తెరవబడేటట్లు చూడడానికి వీలుగా రానున్న రెండు మూడు రోజులలో కార్మిక నాయకులను కలుసుకొని మాట్లాడగలనని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని, కార్మిక నాయకులు ఒక పరిష్కారానికి వచ్చేటట్లు ముఖ్యమంత్రి వారిని ఒప్పించగలరని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

సింప్సన్ గ్రూపు పరిశ్రమలలో పని పూర్తి రుద్ధరధ విషయమై తనకు ఆశాగాని, నిరాశగాని లేదని చెప్పారు. సింప్సన్ సమస్య ఒకరా కార్మిక వివాదం మాత్రంగానే తోచడంలేదని కొన్ని షరతులు నెరవేర్చకపోయినట్లయితే యాజమాన్యంవారు ధైర్యంగా ముందుకు రాబోరని ప్రభుత్వం, కార్మిక సంఘాలు అనుకూలమయిన వాతావరణాన్ని కల్పించాలని వారు ఆశించడం సహజమని, చేతనాల సమస్యను పరిశీలించడానికి యాజమాన్యం వారు అంగీకరించారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ముఖ్యంగా కార్మిక సంఘాలలో ప్రభుత్వం దవుర్జన్య శక్తులను అణచలేక పోతున్నదని భద్రతను సమకూర్చలేక పోతున్నదనే అభిప్రాయం వున్నదని ఆయన అన్నారు.

కార్మిక సంఘాలకు ఎన్నికలు జరగడానికి కొంతవ్యవధివుండాలని చాలాసంఘాలవారుఅంగీకరించారు. వామపక్షంవారుకూడా తన సూచనను త్రోసిపారేయలేదని, ఆయన చెప్పారు.

సింప్సన్ పరిశ్రమలలో తలయెత్తిన సమస్యను సకాలంలో పరిష్కరించక పోయినట్లయితే, అది రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ప్రాకి శాంతిభద్రతలకు పెద్ద సమస్యను తెచ్చి పెట్టవచ్చునన్న భయాన్ని శ్రీ ఖాదిల్కార్ వ్యక్తం చేశారు.

పశ్చిమబెంగాల్ పరిస్థితి ఇక్కడ పునరావృతం అవుతోందని, అక్కడ ద్రావకం బుడ్డలతో కొట్లాటలు ప్రారంభమయితే ఇక్కడ సైకిల్ చెయిన్‌లతో ప్రారంభమయినాయని, తేడా అల్లా ఇదేనని ఆయన అన్నారు.

సింప్సన్ పరిశ్రమలను కేంద్రం తీసుకొనే అవకాశం గురించి అడుగగా ప్రభుత్వం దీనిని పరిశీలించవలసి ఉన్నదని, అంటే మొదట రాష్ట్రప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించాలని ఆయన సమాధానమిచ్చారు.

ఖాదిల్కార్‌కు కార్మికుల విజ్ఞప్తి పత్రం

సింప్సన్ పరిశ్రమలకు చెందిన కార్మికులు నిన్న కేంద్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ ఖాదిల్కార్‌ను కలుసుకుని పరిశ్రమలను తెరువవలసిందిగా తమ యాజమాన్యం వారిని కోరాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రికి వారు ఒక వినతి పత్రం సమర్పిస్తూ, పరిశ్రమల మూసివేత అక్రమమని ప్రకటించడం కోసం దేశరక్షణ నిబంధనల క్రింద చర్యలు తీసుకోవాలని అడిగారు.

భారతప్రభుత్వం ఈ పరిశ్రమల యాజమాన్యాన్ని స్వీకరించాలని కూడా వారు కోరారు.

సింప్సన్ పరిశ్రమల కార్మిక సంఘానికి ఎన్నికలు జరిపించడానికి స్వతంత్ర నిర్ణయాధికారం గల ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

బొంబాయి పరిశ్రమలకు దెబ్బ

ఆటో మొబైల్ విడిభాగాలను సరఫరా చేసే సింప్సన్ గ్రూపు పరిశ్రమలు మూతపడిన కారణంగా బొంబాయిలోని ప్రీమియర్ ఆటో మొబైల్స్ సంస్థలో 9000 మంది కార్మికులకు మార్చి 15 నుంచి పని లేకుండా పరమాదం ఏర్పడ్డదని శ్రీ ఖాదిల్కార్ చెప్పారు.

బొంబాయి సంస్థకు సింప్సన్ పరిశ్రమల నుంచి డీసెల్ ఇంజన్ల పెట్రోలు ట్రక్కులకు ఫియెట్ కార్లకు అవసరమైన విడిభాగాలు సరఫరా అవుతాయని ఆయన చెప్పారు.

గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు సింప్సన్ సంస్థ బొంబాయి సంస్థకు 1750 డీసెల్ ఇంజన్లను సరఫరా చేయవలసి ఉండగా 511 ఇంజన్లను అందజేసిందని, దీని మూలంగా 5.2 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఆయన అన్నారు.

సింప్సన్ పరిశ్రమల యాజమాన్యం వర్గం అధ్యక్షుడు శ్రీ ఎ. శివస్వామి విన్నతనను కలుసుకున్నారని పరిశ్రమలను పునః ప్రారంభించడానికి ఆయన చాలా ఆతృత చెందుతున్నారని, కాని పరిశ్రమలు తరచూ మూతపడుతుండడం వల్ల శ్రీ శివస్వామి ధైర్యాన్ని కోల్పోతున్నారని, విదేశీ సహకారులకు జవాబుదారీకాబట్టి ఆయన ఆందోళన చెందుతున్నట్లు కూడా కనిపిస్తున్నారని శ్రీ ఖాదిల్కార్ అన్నారు.

—:o:—

సవరణ

పైర్లు అమ్మకంపై కాకినాడలో ఉద్రిక్తత అనే శీర్షిక క్రింద ఫిబ్రవరి 29వ తేదీ ఆంధ్రపత్రిక 8వ పేజీలోని వార్తలో ఒక మోటారు పైర్లు వ్యాపారిని మరి 12 మందిని బి. పి. సి. 325, 427 నిబంధనల క్రింద అరెస్టు చేసినట్లు, రాళ్ళపాకలు బందయి ఉద్రిక్తత పెరిగిన సందర్భంలో ఈ అరెస్టులు జరిగినట్లు ప్రచురింపబడింది. ఇది సరికాదు. ఆ అరెస్టులు బి. పి. సి. 147, 325 పైర్లన్ల క్రింద జరిగినవని, రాళ్ళపాకలు బందయి, ఉద్రిక్తత పెరిగిన సందర్భంలో జరిగినవి కాదని ఇప్పుడు తెలియవచ్చింది. ఈ పొరపాటును పాఠకులు గమనింప ప్రార్థన. — సం.

ఆకాశవాణి

ఆదివారం మార్చి 12

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యసంగీతం 6.55 పాడి—పంట 7.15 దేశభక్తిగీతం 7.30 అమరవాణి 7.45 లలితసంగీతం 8.20 స్తుతిమాల 8.30 చిత్రమాలిక

మ. 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యసంగీతం 1.30 రంగవల్లి 2.10 బాలవినోదం 3.10 నాటిక

సా. 5.30 ఎ.ఎన్. లక్ష్మీనారాయణన్ 6.05 ప్రాంతీయ వార్తలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లూ వాకిలి 7.30 చిత్రసీమ 8.00 అనుకున్నంతలేక కాదు 8.10 ఈ మానవుపాట 8.15 చిత్రసీమ 8.30 లలిత సంగీతం 9.30 రాగం, తానం, పల్లవి 10.15 ధ్యానగీతి 10.30 జనగణమన.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లాతేరేనాం 7.05 రేడియో కళాశాల 7.35 కర్ణాటక సంగీతం 8.00 ఫిల్మ్‌గానే 8.20 విషవలయం 9.00 ఫుజల్ 10.02 సితార్. భీమేశ్వరరావు

మ. 2.00 షెహనాయ్ 2.20 స్కెచ్ 2.30 ఖ్యాలియాం

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రసీమ 6.10 ఇంద్రధనుస్సు 6.40 పాశ్చాత్యసంగీతం 7.02 నేటి కార్యక్రమం 7.05 జానపదగేయాలు 7.50 ఫిల్మ్‌గానే 8.05 వర్ణం 8.35 సుగంధసంగీత 9.00 ఫిల్మ్‌గానే 9.30 నైరంగ్ 10.30 జనగణమన.

విజయవాడ

(354.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సుక్తిముక్తావళి 6.45 పాలం పనులు 6.55 దేశభక్తి గేయాలు 7.15 సంగీత శిక్షణ 7.30 అమర వాణి 820 బొమ్మరిల్లు

మ. 11.45 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పపిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 రంగవల్లి 2.10 పురాణం పురుషోత్తమశాస్త్రి 3.10 శ్రీకృష్ణ రాయబారము.

సా. 5.30 హైదరాబాద్ వలె 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 కాలజ్ఞానం 6.30 కాలజ్ఞానం 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 రాగం, తానం, పల్లవి 10.00 ప్రకటింపబడును 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.25 వళ్ళువర్ వాక్కు 7.30 సంగీతపాటం 7.45 సంగీతమాల 8.00 టి. వి. నమశ్శివాయం 9.04 మళలై అముదం 9.30 ఎస్. బాలమురళికృష్ణ 9.45 పిల్లలకు

మ. 12.00 ప్రసార విశేషాలు 12.04 సూర్యకాంతి 12.50 లలితసంగీతపాటం 1.04 రాజలక్ష్మి నారాయణన్ 2.10 విరుంబి కేట్టవై 3.00 ప్రకటనలు 3.04 సంక్షిప్త శబ్దచిత్రం 4.04 వీణ 4.30 వి. ఎస్. సుందరి

సా: 5.04 వీణ 6.30 ప్రసంగం 6.45 నేటివిమర్శనం 6.55 చిత్రగానం 4.25 నాడోడి కళై 8.04 సంగీతరసవాకం 9.15 నాదస్వరం 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 జనగణమన.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 11

Applications are invited for undetmentioned posts. Age as on 1-1-1972 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakisten, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Cestes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well-qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated during the period 1-1-1964 to 25-3-1971 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 10th April, 1972 (24th April, 1972 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 5 permanent but appointment to be made on temporary basis. Posts at S. No. 1 temporary but some of them likely to be made permanent in due course. Post at S. No. 12 temporary. Posts at S. Nos.

పాక్‌కు అమెరికా సైనిక సహాయం ఇంకా నిలిపివేత

విదేశాంగశాఖ ప్రతినిధి బ్రే ప్రకటన

వాషింగ్టన్, మార్చి 10 : పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం ఇప్పటికీ నిలిపివేయబడే ఉన్నదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ చార్లెస్ బ్రే నిన్న పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఆ వ్యవహారం ఇటీవల కొన్ని మాసాలుగా ఎక్కడ ఉన్నదో ఇప్పుడూ అక్కడే ఉన్నది. అనగా ఇంకా నిలిపివేయబడే ఉన్నదన్న మాట అని కూడా తెలిపారు.

పాకిస్తానుకు ఇతోధికంగా ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయానికి రావడం సహా అమెరికా భారత ఉపఖండంలో కొన్ని కుట్రలు పన్నుతున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ఆరోపణలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ బ్రే ఈ విషయం తెలిపారు.

ఆయుధాలకు సంబంధించినంతవరకు ఇటీవల సహాయం నిలిపివేసినట్లు చెప్పిన దానికి మించి ఏమి చెప్పాలో నాకు తెలియదు అని కూడా ఆయన అన్నారు.

సైనిక సహాయం కావాలని పాకిస్తాన్ నిక్సన్ ప్రభుత్వాన్ని అర్థించిందా అని ప్రశ్నించగా, అమెరికాకు, మరో ప్రభుత్వానికి దౌత్య స్థాయిలో జరిగిన ద్విపక్ష చర్చల సారాంశాన్ని తాము వెల్లడించజాలమని శ్రీ బ్రే సమాధానం చెప్పారు.

అమెరికా విదేశాంగ విధానాన్ని గూర్చి విదేశాంగ మంత్రి శ్రీ విలియం పి. రోజర్స్ కాంగ్రెసుకు సమర్పించిన నివేదికలో దక్షిణ ఆసియా సంఘటనలను అభివర్ణించిన తీరు పట్ల శ్రీమతి గాంధి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని శ్రీ బ్రే దృష్టికి తీసుకు రావటం జరిగింది.

భారత — పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం సహా దక్షిణ ఆసియాలో సంభవించిన గూర్చి విదేశాంగ మంత్రి నివేదికలో ఉన్న విషయాలు మనకు లభించిన సమాచారం ప్రాతిపదికగా ప్రభుత్వం ఏర్పరచుకున్న అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇంతకు మించి నేను చెప్పగలిగింది ఏమీ లేదు అని ఆయన వివరించారు.

కుయూప్‌పై విచారణ సంఘం నివేదిక

కేరళ మంత్రివర్గం ఆమోదం

షిల్లాంగ్, మార్చి 10 : నంబూద్రిపాద్ మంత్రివర్గంలోని మంత్రి శ్రీ పి. ఆర్. కురూప్‌పై వచ్చిన ఆవినీతి ఆరోపణలను విచారించిన సంఘం సమర్పించిన నివేదిక కేరళ మంత్రివర్గం నిన్న ఆమోదించింది.

శ్రీ కురూప్‌పై వచ్చిన అవినీతి, లంచగొండి ఆరోపణలన్నీ అబద్ధమని విచారణ సంఘం తమ నివేదికలో పేర్కొన్నారు. మంత్రి వర్గం నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నిన్న ప్రకటించారు. విచారణ సంఘం- నివేదికను త్వరలో ప్రకటించగలమని ఆయన అన్నారు.

శ్రీ కురుప్ పై వచ్చిన అవినీతి ఆరోపణలు, విచారణ సంఘం నిర్ణయాలను ముఖ్యమంత్రి చదివి వినిపించారు.

కాల్పులు జరిగిన యుద్ధ కైదీల శిబిరం

సందర్శనకు రెడ్ క్రాస్ ప్రతినిధికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 10 : గత మంగళ వారంనాడు దొమ్మికి పాల్పడిన పాకిస్తానీ యుద్ధఖైదీలపై భద్రతా దళ సిబ్బంది తుపాకి కాల్పులు జరిపిన శిబిరంలో పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు ఆ శిబిరాన్ని సందర్శించడానికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంఘం ప్రతినిధిని భారత ప్రభుత్వం అనుమతించింది.

ఆ సంఘటన గూర్చి వివరాలు కోరుతూ ఇస్లామాబాద్‌నుంచి వచ్చిన ఒక సందేశాన్ని ఆదివారమే ఢిల్లీలోని స్విస్ రాయబారి డా: ఫిట్జ్‌హీర్, విదేశీ వ్యవహారాల (తూర్పు) శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. బెనర్జీ నిన్న కలుసుకున్నారు.

—— :o:—

తమిళనాడు కొత్త వ్యవసాయ మంత్రిగా నారాయణస్వామి

మద్రాసు, మార్చి 10 : తమిళనాడు కొత్త వ్యవసాయ మంత్రిగా శ్రీ పి. నారాయణ స్వామి ఎం. ఎల్. సి. ఇవాళ పదవీ ప్రమాణం స్వీకరించారు. రాజభవన్‌లో ఈ ఉదయం గవర్నర్ శ్రీ కె. కె. షా ఈ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి కరుణానిధి, ఆయన మంత్రివర్గ మంత్రులు సభాపతి కె. ఎ. మదిలఅళగన్ శాసన మండలి అధ్యక్షుడు శ్రీ సి. పి. చిట్టరుసు, సీనియర్ అధికారులు హాజరైనారు.

ఇంతవరకు వ్యవసాయ మంత్రిగా ఉన్న శ్రీ ధర్మలింగం మొన్న రాజీనామా చేశారు. ఆరోగ్యం సరిగా లేనందున ఆయన రాజీనామా చేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

—— :o:——

బెంగుళూరు, మార్చి 10: మైసూరులో పోలింగ్ కారణంగా టాక్సీలకు రేట్లు రోజుకు రు 120లు, పెట్రోలు, డ్రయివరుకు రోజు బత్తెం ఇవ్వాలన్నంత హెచ్చుగా పెరిగాయి. 5వ తేదీ పోలింగ్‌నాడు రు 60 నుంచి రు 100లు మాత్రమే తీసుకున్నారు.



భారత ప్రతినిధివర్గం ఇటీవల మారిషస్‌వెళ్లి అక్కడ మహాత్మాగాంధీనంద్ర భవనాల తుది ప్లానులను ఆమోదింపజేసే సందర్భంలో మారిషస్ ప్రధాన మంత్రి శ్రీ రాంగులాంను కలుసుకున్నారు. భవనాల నమూనాను మారిషస్ ప్రధాని ఆసక్తితో చూస్తున్న దృశ్యం.

కాశ్మీరులో శతాధిక వృద్ధుల వోట్లు

శ్రీనగర్, మార్చి 10 : 110 సంవత్సరాల వయస్సుగల అంధవృద్ధుడు అజీజ్‌షాపోత్ సహా అనేక మంది శత వృద్ధులు నిన్న సాపోర్ నియోజకవర్గంలో వోటు వేశారు.

ఇది వరకు రాజ్యాంగ నిర్ణయ మండలిలో కాశ్మీరుకు ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ షేక్‌మహమ్మద్ అక్బర్ సోదరుడైన 86సం.ల వయస్సుగల షేక్‌మహమ్మద్‌సిద్దు తనకుంటి కాలుపై ప్రాకుతూ వచ్చి బారాముల్లా పట్టణంలోని భాన్‌పూరా కేంద్రంలో వోటు వేశారు.

స్వేచ్ఛా పౌరుడుగా తనకు గల హక్కును వినియోగించు కొనటానికి వచ్చానని ఆయన విలేఖరులతో సగర్వంగా చెప్పారు.

నిన్న వోటు వేసిన శతవృద్ధుల్లో శ్రీమతి నుందర్‌కవుర్ 101 సం.లు, శ్రీ రహ్‌జన్ గుజరీ 105 సం.లు, శ్రీ అలీమీర్ 125 సం.లు.

పుదుచ్చేరి ఉపఎన్నిక

నేడే పోలింగ్

పుదుచ్చేరి, మార్చి 10 : రాష్ట్రపాలన సభకు పుదుచ్చేరి నుంచి రేపు జరగనున్న ఉపఎన్నికలో 10400 మంది వోటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు.

ఇక్కడ డి. ఎం. కె., కొత్త కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోటీ జరుగు తున్నది. కొత్త కాంగ్రెసు అభ్యర్థిని సంస్థా కాంగ్రెస్, డి. ఎం. కె. అభ్యర్థిని సి.పి.ఐ.బలపరుస్తున్నది.

మాజీ సభాపతి డి. ఎం. కె. సభ్యుడు శ్రీ ఎస్. పెరుమాల్ ఎన్నిక చెల్లనేరదని సుప్రీం కోర్టు కొట్టి వేసిన కారణంగా ఈ ఉప ఎన్నిక జరుగు తున్నది.

శ్రీ పెరుమాల్ 1969 ఎన్నికలో 16 వోట్లు తేడాతో అవిశ్వాస కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. సి. పురుషోత్తమరెడ్డియార్‌ను వోడించారు. ఈసారి కూడా శ్రీ రెడ్డియార్ కాంగ్రెస్ అభ్యర్థిగా డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ ఎం. పాండురంగరుకు వ్యతిరేకంగాపోటీ చేస్తున్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న తన పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ ఈ ఉపఎన్నిక దేశం మొత్తాన్ని ఆకర్షించిన దన్నారు.

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నిన్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముగించారు.

పాకిస్తాన్ పరిధిలో బంగ్లాదేశ్ వుండే సమస్యే లేదు

ఢాకా ప్రభుత్వం స్పష్టీకరణ : భద్రతామండలి పత్రంగా బంగ్లాదేశ్ ప్రకటన ప్రచురణ

విక్యరాజ్యసమితి, మార్చి 10 : బంగ్లాదేశ్ సర్వసత్తాక ప్రతిపత్తి గల దేశంగానే ఉండిపోతుందని, పాకిస్తాన్ పరిధిలో ఉండే సమస్యే లేదని స్పష్టం చేస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం చేసిన ప్రకటనను భద్రతా మండలి పత్రంగా ప్రచురించారు.

ఈ ప్రకటన ఫిబ్రవరి 14వ తేదీన సమితికి అందింది.

సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సమర్‌సేన్ కోర్కెపై ఈ పత్రం ప్రచురణ జరిగింది. శ్రీ సేన్ భద్రతా మండలి అధ్యక్షునికి ఒక లేఖను వ్రాస్తూ, బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటనను మండలి అధికారి పత్రంగా పంపిణీ చేయాలని కోరారు. ఈ పని నిన్న జరిగింది.

ఫిబ్రవరి 14న 35 దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించాయని, ఈ నాడు ఇలా గుర్తించిన దేశాల సంఖ్య 51కి పెరిగిందని, శ్రీ సేన్ చెప్పారు.

తూర్పు పాకిస్తాను సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించడం కోసం షేక్ ముజిబుర్‌రహమాన్‌తో పాకిస్తాన్ అధ్యక్షుడు ప్రత్యక్ష సంప్రదింపులను ప్రారంభించారని సమితిలోని పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి సమితి ప్రధాన కార్యదర్శికి వ్రాసిన లేఖకు ఫిబ్రవరి 14వ బంగ్లాదేశ్ ప్రభుత్వం పంపిన ప్రకటనను, ప్రత్యుత్తరంగా భావిస్తున్నారు.

పాకిస్తానీ ప్రతినిధి వాదానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తన ప్రకటనలో తీవ్రమైన అభ్యంతరాన్ని తెలిపింది. వాస్తవ పరిస్థితి విషయంలో ప్రపంచ రాజ్యాలను మోసం చేయడానికి, తద్వారా ఇతర దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించకుండా చేయడానికి, గుర్తింపు ఆలస్యంగావడానికి, ప్రపంచంలో ఎనిమిదవ పెద్ద దేశమయిన బంగ్లాదేశ్‌కు సమితిలో స్థానం లభించడం దుర్లభమయ్యేటట్లు చూడడానికి పాకిస్తానుకు గల కాంక్షే ఆ దేశం ప్రతినిధి వాదానికి కారణభూతమయి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 25వ తేదీనుంచి బంగ్లాదేశ్‌లో సంభవిస్తున్న పరిణామాల వాస్తవ స్వరూపాన్ని పట్టించుకో కుండా ఉండడానికి ఇస్లామాబాద్ ప్రభుత్వం చేస్తున్న వ్యర్థ ప్రయత్నాలలో పై వాదం ఒకటని ప్రకటనలో తెలిపారు. పూర్వపు పాకిస్తానులో రెండు ప్రాంతాలు ఏకైక రాజకీయ వ్యవస్థగా ఉండిపోయే అవకాశాలు 1971 మార్చి 25 రాత్రే పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్ ప్రజలపై ఆకారణంగా, అమానుషంగా విరుచుకుపడడంతో తుడుచుపెట్టుకుని పోయాయని ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజ ప్రతినిధులు బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, బంగ్లాదేశ్ గణతంత్ర రిపబ్లిక్‌ను ఏర్పాటు చేశారని ప్రకటనలో వివరించారు.

విమోచన యుద్ధం గురించి, పాకిస్తాన్ ఆక్రమిత దళాలు మిత్ర దళాలకు డాకాలో లొంగిపోవడం గురించి ప్రకటనలో ప్రస్తావించారు. ఈ కాలంలో ప్రజల ఏకైక వాయకుడు ఆయిన సంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్‌ను అక్రమంగా పాకిస్తాన్‌లో నిర్బంధంలో ఉంచారని, బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ ఆక్రమిత దళాలు ఘోరంగా పరాజయం చెందడంతోనూ, ప్రపంచ ప్రజల ఒత్తిడి తీవ్రతరం కావడంతోను పాకిస్తాన్ ప్రభుత్వం చివరకు జేషరతుగా ఆయనను విడుదల చేసినదని ప్రకటనలో చెప్పారు.

సంగంబధు షేక్‌ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చినప్పటినుంచి బంగ్లాదేశ్ సర్వసత్తాక ప్రతిపత్తి గల దేశం గానే ఉంటుందని, పాకిస్తాన్ పరిధిలో ఉండిపోయే సమస్యే లేదని పలుసార్లు స్పష్టం చేశారని ప్రకటనలో పేర్కొన్నారు.

——— :o:— ———

న్యూఢిల్లీ, మార్చి 10 : ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని నిన్నటి ఉదయం నుండి తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు.

విద్యార్థులలో కొట్లాటలు జరుగుతాయేమోననే భయంతో మార్చి 6వ తేదీన విశ్వవిద్యాలయాన్ని నాలుగు రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించారు. విద్యార్థులు వైస్ ఛాన్సలర్‌ను కూడా ఘెరావో చేశారు. ఆ తరువాత విద్యార్థులు కొందరు నిరాహారదీక్ష కూడా జరిపారు. నిరాహారదీక్ష మొన్న రాత్రి విరమించబడింది.

వోటు వెయ్యడానికి మహిళ ధారణ!

మంగళూరు, మార్చి 10 :— బ్రహ్మదూర్ నియోజకవర్గంలోని 75వ పోలింగ్ కేంద్రానికి వచ్చిన రామక్క అనే 40 సంవత్సరాల స్త్రీ, తాను వోటు వెయ్యడానికి పోలింగ్ అధికారులు అనుమతించేవరకు అక్కడ నుంచి కదలనని పట్టుబట్టింది.

తాను ఆ ప్రాంతానికి చెందిన దానినని, వోటు వెయ్యనివ్వక పోవడం కేవలం అన్యాయమని ఆమె పోలింగ్ కేంద్రం గేటుముందు కూచుని బాధగా అందరితో చెప్పింది.

వోటర్ల జాబితాలో ఆమె పేరు లేదని, తాను వెయ్యగలిగిందేమీ లేదని పోలింగ్ అధికారి తెలిపారు. విలేఖరులు పోలింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్నప్పుడు ఆమె గేటువద్దనే పట్టుదలగా కూచుని ఉన్నది.

పోలింగ్ కేంద్రంలో మూర్ఛపోయిన స్త్రీ

కూంబ్రూర్ నియోజక వర్గం తాళికెలో 73వ పోలింగ్ కేంద్రంలో 43 సంవత్సరాల వయస్సు గల ఒక స్త్రీ వోటు వేసిన వెంటనే కింద పడి స్పృహ తప్పిపోయింది. అర్ధగంట తర్వాత ఆమెకు స్పృహ వచ్చింది. ఆమె ఇంటికి వెళ్లడానికి అధికారులు తోడ్పడ్డారు.

వోటింగ్‌పట్ల జాలర్ల ఆసక్తి

దక్షిణ కనరా కోస్తాలోని సుమారు వెయ్యి యాంత్రిక బెస్త పడవలు, నాటు పడవల నిబ్బంది నిన్న వోటు వెయ్యడంకోసం, యజమానులచే సెలవు యివ్వబడింది.

దక్షిణ మధ్య రైల్వే సుహృత్ సంస్థ రాఫిల్ డ్రా ఏప్రిల్ 29 కి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10 : దక్షిణ మధ్య రైల్వే మహిళా సంస్థ రాఫిల్ డ్రా నిన్న (మార్చి 9వ) జరుగవలసిన దాన్ని ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ డ్రాను యీ విధంగా వాయిదా వేయుటకు అనుమతించింది. దీని ఫలితంగా డ్రా, ఏప్రిల్ 29సాయంకాలం 5—30 గంటలకు సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరుగుతుంది.

రాఫిల్ టిక్కెట్టు, వెల ఒకరూపాయి మాత్రమే, ఈ డ్రాలో మొదటి బహుమతి రు 12,500 ఇంకా 24 యితర బహుమతులు ఉన్నవి.

——— :o: ———

త్వరలో రిటైరు కానున్న మ్యునిసిపల్ కమిషనర్‌లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10 : ఈ క్రింది మ్యునిసిపల్ కమిషనర్‌లు పదవి విరమణ వయస్సు రావటం ఫలితంగా, వారిపేర్ల పక్కన పేర్కొన్న తేదీలలో రిటైరు కావలసి ఉన్నది.

శ్రీ జానాయిడ్ అహమ్మద్, మ్యునిసిపల్ కమిషనర్, వరంగల్లు—27 మే, 1972, శ్రీ సయ్యద్ గులాంఅలీ, అడ్జ్లేట్ కమిషనరు—5 జూన్ 1972, శ్రీ మహమ్మద్ కమరుజ్జమా, చీఫ్ వ్యాక్సినేషన్ ఆఫీసర్, హైదరాబాద్—6 ఆగస్టు 1972.

ఉగాది కానుక — తగ్గింపు ధర

పరిటాల

స్వచ్ఛమైన నెయ్యి ఉగాది పండుగ సందర్భంగా లేదు 10—3—72 నుండి 15—3—72 వరకు కిలో 14 రూ. 10—35 చొప్పున విక్రయించబడును. ఈ అవకాశం ఒక కిలో నుండి పది కిలోలవరకు మాత్రమే వర్తించును. వినియోగదారులు తమ సౌకర్యమును దృష్టియందుంచుకొనవలసినదిగా కోరుచున్నాము.

(సం.) కె. రామకృష్ణారావు,
మ్యానేజింగ్ డైరెక్టర్,
పరిటాల ఫ్యాక్టరీ, విజయవాడ.

విజయవాడ
తేది. 9—3—72



కనిపించడం లేదు

బాబూ సాంబిరెడ్డీ !

మీ తల్లి నీవు వెళ్లినప్పటినుండి మంచి నీరు కూడా ముట్టలేదు. దీనస్థితిలో ఉన్నది. వచ్చి బ్రతికించుకోగలవు.

ఇట్లు,
పరుమళ్ళ వెంకట్రామిరెడ్డి,
మెల్లంపూడి (P.O.), (నరసరావుపేట) నూతక్కి,
గుంటూరు తా., పిన్‌నం. నూతక్కి 29
పై అబ్బాయి ఆచూకీ తెలియజేసిన వారికి రూ. 116లు బహుమానం

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ సంపూర్ణ రామాయణము

లక్ష్మీ టాకీస్

16-3-72 నుండి చూడండి!

చక్కెరపై కంట్రోలు పూర్తిగా తొలగించాలి

— మిల్లుల సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, మార్చి 10 : చక్కెరకు కొరతగా ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం పాక్షిక మయిన కంట్రోలును కొనసాగించవలసిందేనని, అయితే ఆ తర్వాత పరిశ్రమ, చెరకు రైతు, వినియోగదారుని ప్రయోజనాల దృష్ట్యా దీర్ఘకాలంపాటు చక్కెరపై కంట్రోలును పూర్తిగా తొలగించాలని భారతీయ చక్కెర మిల్లుల సంఘం అధ్యక్షుడు శ్రీ లాలాబన్సీధార్ ఇక్కడ ప్రకటించారు.

శ్రీ ధార్ తమ సంఘం సమావేశానంతరం గత రాత్రి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చక్కెర విధానం, చెరకు ధరతో సంబంధించి సరిగా ఉండాలని అన్నారు.

చెరకును పండించడం ఆర్థికంగా లాభసాటి అనే భావం రైతుకు కలిగే విధంగా చెరకుకు ప్రస్తుతం ఉన్న కనీసపు ధరను పెంచవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

దేశంలో ప్రస్తుతం చక్కెరకు ఏర్పడిన కొరత గురించి వివరిస్తూ ఉత్పత్తి పెరిగిందని, అయితే వినియోగం పరిమాణం ఉత్పత్తి పరిమాణాన్ని మించినదని అన్నారు.

స్వేచ్ఛా విపణిలో చక్కెరకు హెచ్చు ధర ఉన్నందుకు చక్కెర పరిశ్రమను అందరూ విమర్శించడం దురదృష్టకరమని శ్రీ ధార్ అన్నారు. హెచ్చు రేటు ఎక్సయిజు సుంకం, చెరకు ధర 60 శాతం పెరగడం ప్రధానంగా చక్కెరధర పెరగడానికి కారణమన్నారు.

ఇల్లం, ఇండసారి చక్కెర ధరలను సహేతుకమైన స్థాయిలో ఉంచినట్లయితే చక్కెర ధరపై దాని ప్రభావం పడుతుందని ఆయన అన్నారు. చెరకులో 60నుంచి 65 శాతాన్ని ఇల్లం, ఇండసారి పరిశ్రమలే వాడుకుంటున్నవన్నారు.

చక్కెర మిల్లులకు ఉత్పత్తి ఖర్చు అమితంగా ఉన్నదని, బ్యాంకుల నుంచి తగినంత ఆర్థిక సహాయం అందడం లేదని ఆయన చెప్పారు. చెరకు రైతుల, వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా చక్కెర మిల్లులకు తగినంత ఆర్థిక సహాయం అందచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చెరకు ధర 60 శాతంపైగా పెరిగిందని, కాగా చక్కెర ధర 12 శాతం మాత్రమే పెరిగిందని, చెరకు ధర ఎక్కువగా ఉండటం వల్ల, ఇతర ఖర్చులు పెరగడం వల్ల స్వేచ్ఛా విపణి చక్కెర ధర పెరిగిందని ఆయన వివరించారు.

ఈశాన్య నేపాల్‌లో క్షామ పరిస్థితులు

ఖాట్మండుకు 10 వేల మంది వలస

ఖాట్మండూ, మార్చి 10 : ఆకలిబాధతో దాదాపు పదివేల మంది ప్రజలు ఆహారంకోసం అన్వేషిస్తూ ఈశాన్య నేపాల్ నుంచిఖాట్మండూ వైపుగా వస్తున్నారని నిన్న యిక్కడకు తెలియ వచ్చింది. వీరిలో స్త్రీలు పిల్లలుకూడా వున్నారు.

వారు యిక్కడకు సుమారు 80 కిలోమీటర్ల దూరంలోగల బరబిసే వద్దకు వచ్చేసరికి ప్రభుత్వం వారికి పంచిపెట్టడం కోసం మూడు ట్రక్కులతో బియ్యం పంపింది.

గత ఆకురాలుకాలంలో అతివృష్టి శీతాకాలంలో అనావృష్టి కారణంగా ఉత్తర సరిహద్దు ప్రాంతంలోని 15 లక్షల మంది ప్రజలు దాదాపు క్షామ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

పరిస్థితిని పరిశీలించడం కోసం బరాబిసెకు సీనియర్ అధికారులను పంపడం జరిగింది.

భారత్-పాక్ సరిహద్దులో పరిస్థితి క్షీణిస్తోందట

సమితికి పాక్ ఫిర్యాదు : భారత్ 57 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘించినట్లు ఆరోపణ

ఇస్లామాబాద్, మార్చి 10 : భారత — పాకిస్తానీ సరిహద్దులో క్షీణిస్తున్న పరిస్థితిని భద్రతా మండలి అధ్యక్షుని దృష్టికి, సమితి ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకు రావలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం సమితిలోని తన శాశ్వత ప్రతినిధిని ఆదేశించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 27వ తేదీవరకు ఒక్క కాశ్మీర్ రంగంలోనే భారత సైనికదళాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని 57సార్లు ఉల్లంఘించినవనీ, తుపాకీ కాల్పులు, బంకర్ల నిర్మాణం, కందకాల త్రవ్వకం, కాల్పుల విరమణ రేఖ అతిక్రమణవంటి పనులు చేసినవనీ ఆయన ఆరోపించారు.

ఇదే కాలంలో భారతీయ విమానాలు ఐదుసార్లు పాకిస్తాన్ గగన పరిధిని అతిక్రమించినవని కూడా ప్రభుత్వ ప్రతినిధి ఆరోపించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ఇక్కడ స్విస్ రాయబారి కార్యాలయం ద్వారా భారత దేశానికి కూడా తీవ్ర అందోళన తెలియ జేసింది.



సిరుగుప్ప - ఉజ్జ్వల భవిష్యత్తుగల ఒక గ్రామము

మైసూరు స్టేట్, బళ్లారి జిల్లాలోని సిరుగుప్ప మరియు కాంప్లి, సింధనూర్, మాన్వి, కర్తిగి, గంగావతి, తదితర పరిసర ప్రాంతాలు 1974 కోసం ఎదురు చూస్తున్నాయి.

అంటే, సిరుగుప్పవద్ద కొఠారీవారి క్రొత్త చెరుకుగడ నరుకు యంత్రాగారం (ప్లాంటు) ప్రారంభించబడగల సమయం కోసం. ఈ ప్రదేశాలలో చెరుకు పండించే 50,000 ల పైబడిన కుటుంబాలు తమ భవిష్యత్తుకు ఆశాపూరితంగా ఎదురు చూస్తున్నాయి. కొఠారీ షుగర్స్ వీరి జీవితాలను మరికొంచం మధురంగా చెయ్యగలవు.

కొఠారీవారి ఈ క్రొత్త యంత్రాగారం ప్రథమ దశలో రోజుకు 2,000 టన్నుల చెరుకుగడను, కడపటి దశలో రోజుకు 4,000 టన్నుల చెరుకు గడను నరకగల కెపాసిటీ కలిగియుంటుంది. ఈ యంత్రాగారం ఖరీదు రు. 4 కోట్లు.

ఇది 2000 మందికి పని కల్పించటానికి తోడు ఈ ప్రాంతంలో చెరుకుగడ పండిస్తున్న 50,000 పై బడిన కుటుంబాలకు సాయపడగలదు.

కొఠారీ గ్రూపులో 3 బట్టల మిల్లులు, ఒక ఎరువుల ఫాక్టరీ, ఎరువుల అమ్మకపు సంస్థ, కాఫీ మరియు టీ ప్లాంటేషన్లు, కాఫీ క్యూరింగ్ వర్క్సు మరియు టెక్స్‌టయిల్ ఉపకరణాలను ఉత్పత్తిచేసే ఒక ఇంజనీరింగ్ యూనిట్ ఉన్నాయి. కొఠారీ గ్రూప్ సంస్థలలో 20,000 ల మంది పనిచేస్తున్నారు. వీటిలో సాలుసరి రు. 30 కోట్ల వ్యాపారం జరుగుతున్నది.

కొఠారీ అండ్ సన్స్‌వారు స్థాపించేందుకు ప్లాను చేస్తున్న ఇతర ప్రణాళికలలో రు. 16 కోట్ల పెట్టుబడితో ఒక టైర్ ఫాక్టరీ, రు. 3 కోట్ల పెట్టుబడితో ఒక గడియారాల ఫాక్టరీ మరియు రు. 1 కోటి పెట్టుబడితో ఒక బ్రూయరీ ఉన్నాయి.

కొఠారీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ KS కొఠారీ బిల్డింగ్స్, 20, నుంగంబాక్కం హైరోడ్డు, మద్రాసు-34

NAS-241 TG

గంటల పంచాంగం

శ్రీవిరోధికృత్ సం. ఫాల్గుణ బ. ఏకాదశి
1972వ సం. మార్చి 11 శనివారం
శని : బ. ఏకాదశి: రా. 2.16, ఉత్తరాషాఢ: రా. 2.25, వర్జ్యం: ఉ. 10.19 మొదలు 11.56 వరకు
1972వ సం. మార్చి 12 ఆదివారం
ఆది : బ. ద్వాదశి : రా. 12.56, శ్రవణ: రా. 1.46, వర్జ్యం : ఉ. 6.18 మొదలు 7.52 వరకు. తె. 5.32 మొదలు—

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొనరించిన
పరనార యుత్పియము తన మనంబునకొరు దా
నొరులకు నది సేయకునికి
పరతాణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీవిరోధికృత్ సం. ఫాల్గుణ బ. ఏకాదశి
శనివారం

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

—:o:—

ఇటీవల మధ్యప్రదేశ్‌లో ఒక చోట దేశంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సమస్యలను గురించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి, ఆ విషయాలను కొంత తడవు వివరించారు. దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో అంతరంగ వ్యవస్థను, అవగా "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్"ను నిర్మాణం చేయడాన్ని గురించి పనులు జరిపించవలసన్నారు. విజావికి ఈ ఆలోచన కేంద్రంలో ప్రధానమంత్రి స్థాయిలో గాక రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాల స్థాయిలో, ప్రధానంగా సంకల్పానికి రావలసిన విషయం. లేదా ఆ ప్రభుత్వం అధినేతలైన ముఖ్యమంత్రులకు ఆలోచనలో గట్టిగా మెదల వలసిన విషయం. కాని మనదేశంలో అట్లా ఇటువంటి ముఖ్య విషయాలు ముఖ్యమంత్రుల దృష్టికి గాని, లేక వెనుకబడి ఉన్న రాష్ట్రాల ప్రభుత్వాల దృష్టికి గాని వస్తున్న విషయాలుగా కన్పించడం లేదు. వారు ప్రసంగాలు చేస్తారు గాని, ప్రధానమంత్రి ప్రసంగంలో వచ్చినంత నిక్కచ్చిగా అసలు సమస్యలు వారి దృష్టిపథంలోనికి రాకపోవడం విచారాన్ని కలిగిస్తుంది. ఏది ఏమైనా, ఇప్పుడు ప్రధానమంత్రి వెనుకబడిన రాష్ట్రాల యొక్క అసలు సమస్యను గురించి ప్రస్తావించివందువల్ల, ఇందును గురించి కొంత పని జరుగుతుందని ఆశించవచ్చు.

అసలు వచ్చిన విషయం ఏమిటంటే, కొందరు వట్టి నినాదబద్ధ బుద్ధులే గావి, ఏమిచేస్తే ఆ నినాదాలు ఒక రూపం నష్టించుకొని, 'భూమిమీద క్రియల రూపంలో కార్యరూపం దాలుస్తాయో ఆలోచించేవారు కారు. అంగ చేతనే మాటలకు, చేతలకు మధ్య పొంతన కనరనిస్థితి ఏర్పడుతున్నది. అంతేగాక మన దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఒక ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి, ఆ ప్రభుత్వ అస్తిత్వ సంరక్షణకు సంబంధించిన రాజకీయాలతోనే అధికారంలో ఉన్నవారికి, బయట ఉన్న రాజకీయవేత్తలకు తలమునకలై పోతున్నది గాని, తక్కిన విషయాలు వట్టి ఔపచారికాలు అయిపోతూ వస్తున్నాయి. మన దేశం యొక్క ఈ 20–25 సంవత్సరాల చరిత్రా ఇట్లానే ఉంది. విచిత్రం ఏమంటే, రెండు మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాలు పెట్టినప్పటి స్థితే, ఒక పార్టీ అధిక సంఖ్యాబలంతో ప్రభుత్వం పెట్టిన చోట కూడా కన్పిస్తూ వచ్చింది. ఈ స్థితిలో వాచారంభవ ప్రాగల్భ్యం కన్పించినంతగా కార్యారంభం ఉండకపోవడం సహజం. ఈ రెండోది ఉన్నప్పుడు అధికారంలో ఉన్నవారికి తమ తమ రాష్ట్రాలలో ఏమి జరగవలసిందీ స్పష్టంగా గోచరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిని పరిశీలిస్తే, ఇచ్చట వాచారంభవం ఎక్కువ; కార్యారంభం తక్కువ అని విశదంగా గోచరిస్తుంది. రాష్ట్రంలో పరిశ్రమలు ఉండవలసినన్ని లేవనే వారున్నూ, వారిని వారిని ఆహ్వానించి–మీరు పరిశ్రమలు పెట్టండి – అని కోరేవారున్నూ కన్పిస్తారు గాని, ఆ పరిశ్రమలు ఎందుకు ఏర్పడ్డం లేదో, పరిశ్రమలు పెట్టే వారు ఎందుకు ముందుకు రావడం లేదో ఆలోచించరు. అట్లా ఆలోచించినప్పుడు, తక్కిన కొన్ని ముఖ్యవిషయాలతో పాటు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన అంతరంగ వ్యవస్థ ఇంకా సుష్టుగా ఏర్పడ లేదని స్పష్టంగా గోచరిస్తుంది.

అంతేగాక, రాష్ట్రంలో ప్రాంతీయ విష్టమైన భావ ప్రపత్తికి ప్రాధాన్యం ఎక్కువ అవడంతో–అదిగూడా పరిశ్రమల అభివృద్ధి విషయంలో ఒక విధమైన అవ్యవస్థను తెచ్చిపెడుతున్నట్లు కన్పిస్తుంది. ఇటువంటి పద్ధతి తాత్కాలికంగా ఉపయోగకరంగా కన్పించినా దీర్ఘకాలంమీద రాష్ట్రాన్ని ఎగుడు దిగుడు చేయగల స్థితి కలదిగా రూపొందగల ప్రమాదం ఉంది.

ఈ అన్నింటికి మించి పెట్టుబడుల నిర్మాణం విషయంలో ఏమి చేయాలో రాష్ట్రంలో పెద్దలకు తగిన అభిప్రాయాలు ఉన్నట్లు కన్పించడం లేదు. ప్రజల చేతులలో ఉన్న డబ్బుకు పెట్టుబడి రూపం సిద్ధించేట్లు చేసే పనులు ఇక్కడ అవసరం. రాష్ట్రంలో పరిశ్రామికమైన నాగరికత ఏర్పడాలంటే, ఇది చాలా ముఖ్యం. మరి ఇందుకు గూడా అంతరంగ వ్యవస్థ సుష్టుగా ఉండటం అవసరం.

ఈ అంతరంగ వ్యవస్థ అన్నది–ఒక్క రాష్ట్రంలోనే గాదు, దేశంలోనే కొత్త సభ్యతను తెచ్చిపెడుతున్నది. ప్రజలలో సానిహిత్యాన్ని పెంచి, వివిక్త భావ ధోరణులను త్రోలి, అభివృద్ధి భావనలో సమైక్యతను సాధిస్తుంది. ఇవి అన్నీ జరగనినాడు, రాష్ట్రము, రాష్ట్రంతోపాటు దేశం గూడా వెనుకబడి ఉంటాయి.

మనది ఫెడరల్ పద్ధతి రాజ్యం అవడంచేత, అంగులో ఏ అవయవం అపుడోలు గా ఉన్నా, మొత్తం రాజ్యశరీరమే ఆ అవుడోలు తనం యొక్క శైథిల్యాన్ని అనుభవించవలసి ఉంటుంది. కాబట్టే ఇచ్చట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆలోచనలలో సమన్వయాన్ని సాధించుకొని, తక్కిన అన్ని సమవత్వాల సంగతి ఎట్లా ఉన్నా, ముందు అభివృద్ధిలో సమానత్వాన్ని రాష్ట్రాల మధ్య సాధించవలసి ఉంటుంది. అభివృద్ధిలో సమానత్వం లేనప్పుడు, తదితరమైన సమానత్వ సాధన శశవిషాణం అవి వేరుగా చెప్పవలసిన పని లేదు.

—:o:—

అమెరికా సహాయం : కీటింగ్ ప్రశ్న

న్యూఢిల్లీ, మార్చి 10 : అమెరికా నుండి అందుతున్న సహాయం వలన ఎక్కువ ప్రయోజనం లేదని భారత్ భావిస్తే తాము చేయగలిగిందేమీ లేదని, అయితే అసలు అమెరికా సహాయం ఎందుకు స్వీకరించవలసి వచ్చిందనే ప్రశ్న తలఎత్తుతుందని అమెరికా రాయబారి శ్రీ కీటింగ్ అమెరికన్ రిపోర్ట్‌లో ప్రచురితమైన వ్యాసంలో పేర్కొన్నారు.

ఏ దేశంపైన కూడా అమెరికా సహాయాన్ని రుద్దటం జరుగలేదు. అమెరికా చేసిన సహాయం కొన్ని చోట్ల విఫలమైనప్పటికీ, భారత్ మటుకు విఫలమైన దేశాలలో ఒకటి కాదు అని తమ వ్యాసంలో శ్రీ కీటింగ్ వివరించారు.

—:o:—

నాగర్‌కోయిల్, మార్చి 10: శ్రీ వేలాయుధ్ అసమర్థ పోలీసు కస్టడీలో మరణించడానికి సంబంధించిన పరిస్థితులను గురించి దర్యాప్తుకు కన్యాకుమారి జిల్లాకలక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

బీహార్‌లో పలుచోట్ల దౌర్జన్య చర్యలు

ఉభయవర్గాల సంఘర్షణలో ఇద్దరు మృతి

పాట్నా, మార్చి 10 : మాంఘీర్ జిల్లాలోని జమువుయి నియోజక వర్గంలో పలుచోట్ల దవుర్జన్యాలు జరిగాయి. పిస్తోళ్లతో జరుపుతున్న కాల్పులలోను, బాంబులు విసరడంలోను ఒక వ్యక్తి మరణించాడు, మరో ముగ్గురు గాయపడ్డారు.

మాంఘీర్ జిల్లాలోని బవ్వారా, జమూయి నియోజక వర్గాలలోను, పాట్నా జిల్లాలోని మనర్ నియోజక వర్గంలోను పోలీసులు జరుపుచోట్ల కాల్పులు జరిపారు. బవ్వారాలోని రాణీ గ్రామంలో ఒక మూక బ్యాలట్‌పెట్టెను కాన్‌స్టేబుల్ నుంచి ఒక రైఫిల్‌ను ఎత్తుకొని పోతుండగా పోలీసులు కాల్పులు జరిపారు. దీనిలో ఒకవ్యక్తి మరణించాడు. మరొకరు గాయపడ్డాడు. కాల్పుల అనంతరం బ్యాలట్ పెట్టెను, రైఫిల్‌ను వదిలి మూక పారిపోయింది.

జమూయి నియోజక వర్గంలోని జిత్ జంగాయ్ పోలింగ్ బూత్‌వద్ద నాలుగు రవుండ్లు, కోలువావద్ద మూడు రవుండ్లు, ఇంపాయ్ వద్ద ఒకరవుండు పోలీసులు కాల్పులు జరిపారు. అయితే ఎక్కడా ఎవరూ గాయపడలేదు.

కొలువా బూత్ నుంచి బలట్ పత్రాలను లూటీ చేయడంలో రవుడీలు విజయాన్ని సాధించారు. కాని ఇతర చోట్ల బ్యాలట్ పెట్టెలను ఎత్తుకొని పోవడానికి రవుడీలు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఈ బూత్ వద్ద ఉభయ వర్గాల వారు పిస్తోళ్లతో కాల్పులు జరుపుకున్నారు. దీనిలో ఒకవ్యక్తి మరణించడం మరొకడు గాయపడడం జరిగింది. ఇంపాయివద్ద ఒక అభ్యర్థిని మద్దతు చేసే వర్గాలపై రెండు బాంబులు విసిరారు. ఇందువల్ల ఒకరు గాయపడ్డాడు.

పాట్నా జిల్లాలోని మనర్ నియోజక వర్గం బయపూర్‌లో మూకల నుంచి ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు కాని ఎవరూ గాయపడలేదు. ఈ జిల్లాలోని మరో రెండు గ్రామాలలో కూడా ఉభయ వర్గాల మధ్య కాల్పులు జరుపుకున్నారు.

మనోరాలో జరిగిన కాల్పులలో ఒకవ్యక్తి గాయపడ్డాడు. ఒకరిని అరెస్టు చేశారు.

గజేంద్రబియాలో ఒక తుపాకిని పట్టుకు వెడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. తుపాకిని స్వాధీనం చేసికొన్నారు.

కాంకే నియోజక వర్గంలోని దుక్కా గ్రామంలో కాంగ్రెస్, జనసంఘం, మద్దతుదార్ల మధ్య నిన్న జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి మరణించాడు. పలువురు గాయపడ్డారు.

ఒకవోటరును ఒక పార్టీవారు ఛాలెంజి చేయడంపై ఈ తగాదా బయలుదేరింది.

పోలీస్ కాల్పుల్లో ఒక వ్యక్తి మృతి

పాట్నా, మార్చి 10: బవ్వారా నియోజక వర్గంలోని ఒక గ్రామంలో పోలింగు కేంద్రం నుంచి బ్యాలెట్ పెట్టెను అపహరించి పారిపోతున్న రవుడీలపై నిన్న పోలీసులు కాల్పులు జరుపగా ఒకడు మరణించాడు. మరొక వ్యక్తి గాయపడ్డాడు.

బీహారులో మరి కొన్ని చోట్ల స్వల్ప సంఘటనలు జరిగాయి.

ఇవి మినహా రాష్ట్రంలో మూడవతరపోలింగు నిన్న 79 నియోజక వర్గాలలో ప్రశాంతంగానే జరిగింది.

ఇంతకు ముందు రెండు తరాలలో జరిగిన దానికంటే నిన్న పోలింగు మమ్మరంగా జరిగింది.

బెంగాల్‌లో 'భీతావహ రాజకీయాలు'

కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీలపై సాదిక్ అలీ విమర్శ

కలకత్తా, మార్చి 10: పశ్చిమబెంగాల్‌లో భయోత్పాతాన్ని, దవుర్జన్యాన్ని సృష్టించే రాజకీయాలకు కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీలదే బాధ్యత అని సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

బెంగాల్‌లో సంస్థాకాంగ్రెసు నాయకత్వాన ప్రజాస్వామ్య సంఘటన ఏర్పడి ఎన్నికలలో పోటీ చేస్తున్నది.

ప్రజలు భీతావహరాజకీయాలను తిరస్కరించి తమ పక్ష సంఘటనకు వోట్లు వేయాలని శ్రీ సాదిక్‌అలీ ఇక్కడ ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

పెళ్ళి దుస్తులతో వచ్చి వోటు వేసిన పెళ్ళికొడుకు

బెంగుళూరు, మార్చి 10: బెంగుళూరుకు 40కిలో మీటర్ల దూరంలోగల జెన్నపట్నిలో అప్పుడే పెళ్ళిచేసుకున్న 28 సంవత్సరాల యువకుడు పెళ్ళిదుస్తులతోనే పోలింగ్ కేంద్రానికి వచ్చి, క్యూలో 45 నిముషాలసేపు నిల్చుని వోటు వేసి వెళ్ళాడు.

మైసూరు జిల్లాలోని గుండ్లుపేటలో 103 సంవత్సరాల పండు ముసలి ఎవరి సహాయం లేకుండానే నడచి వచ్చి వోటువేసి వెళ్ళాడు.

తిరువేంద్రం,మార్చి 10: త్రివేండ్రం జిల్లా పుడుంక్కాడ్‌లోని అలగప్ప అవుళి మిల్లును త్వరలో పని ప్రారంభింప చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం మీద నడుస్తున్న కారణాన వాలుగు వేలమంది నాడు ఈ మిల్లు మూతపడింది.

తూర్పుగోదావరిలో 70 శాతం పోలింగ్

కాకినాడ, మార్చి 10: తూర్పు గోదావరి జిల్లాలో మొన్న జరిగిన పోలింగ్ వివరాలు ఈ దిగువ యిస్తున్నాము.

కడియం : మొత్తం వోట్లు : 85155, పోలయిన వోట్లు : 53405, 62.7శాతం.

పెద్దాపురం : మొత్తం వోట్లు :— 86933, పోలయిన వోట్లు : 65365, 75.2 శాతం.

తుని : మొత్తం వోట్లు : 91778, పోలయిన వోట్లు : 60,799, 65 శాతం.

పిఠాపురం : మొత్తం వోట్లు : 76686 పోలయిన వోట్లు : 56584, 74 శాతం.

తాళ్లరేవు : మొత్తం వోట్లు : 85902, పోలయినవోట్లు : 42818, 49.9 శాతం.

రామచంద్రపురం : మొత్తం వోట్లు : 85311, పోలయిన వోట్లు : 63016, 74 శాతం.

ఆళ్లనరం : మొత్తం వోట్లు : 81049 పోలయిన వోట్లు : 52490, 64.8శాతం.

కొత్తపేట : మొత్తం వోట్లు : 81689 పోలయిన వోట్లు : 65829, 74.92శాతం

రాజోలు : మొత్తం వోట్లు : 84512, పోలయిన వోట్లు : 68161, 80.6శాతం.

పత్తిపాడు : మొత్తం వోట్లు : 90913 పోలయిన వోట్లు : నివరాలు తెలియరాలేదు.

అడ్‌హాక్ ఏ. పి. ఏ. అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్, తూర్పు గోదావరి జిల్లాలో ఎ. పి. ఏ. పి. ప్రతినిధి శ్రీ టి. రాఘవదాస్ మొన్న పెద్దాపురం, పిఠాపురం, పత్తిపాడు నియోజక వర్గాలోని పోలింగ్ కేంద్రాలు సందర్శించారు. శ్రీ ఇస్మాయిల్ ఆయన కుటుంబం సామర్లకోటలో వోట్లు వేశారు. ఈ జిల్లాలోను, రాష్ట్రంలోను కూడా కాంగ్రెస్‌కు మంచి మెజారిటీ రాగలదని శ్రీ ఇస్మాయిల్ ధృఢంగా నిశ్చయిస్తున్నారు. (స్వ. వి)

పోలింగ్ బూత్‌వద్ద యువకునిపై కాల్పులు

గయ జిల్లాలో సంఘటన

గయ, మార్చి 10: గయజిల్లా బేలాగంజి నియోజకవర్గంలోని బలువాబేలారి పోలింగ్ కేంద్రం వద్ద మొన్న రాత్రి హెూంగార్డు "సవాలుకు సమాధానం చెప్పని కారణం"గా ఒక యువకునిపై కాల్పులు జరపడం జరిగింది.

ఈ సంఘటన జరిగిన వెంటనే సాయుధులైన గ్రామస్థులు పోలింగ్ కేంద్రాన్ని చుట్టుముట్టారు. అయితే గయనుంచి అక్కడకు పోలీసులు రావటంతో పరిస్థితి అదుపు చేయబడింది.

గాయపడిన యువకుని ఆసుపత్రిలో చేర్చారు. అతను కోలుకొంటున్నాడు. నిన్న ఈ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సజావుగా జరిగిపోయింది.

—:o:—

గౌహతి, మార్చి 10: కామరూప్ జిల్లా నలబరి నియోజకవర్గంలో ఒకచోట ఇద్దరు అభ్యర్థుల తాలూకు మద్దతుదార్ల మధ్య కొట్లాట జరిగింది. అయితే పోలీసులు రాక ముందే నీరంతా చెల్లాచెదురై పోయారు. సంఘర్షణలో ఎవరికీ గాయాలు తగలలేదని, అంతరాయం లేకుండా పోలింగు కొనసాగిందని తెలియవచ్చింది.

బ్యాలెట్ పెట్టెల అపహరణ

జమ్ము ప్రాంతంలో సంఘటన

జమ్ము, మార్చి 10: బారముల్లా జిల్లా సోపోర్ నియోజక వర్గంలోని ఆలియూర పోలింగ్ కేంద్రంలో నిన్న మధ్యాహ్నం కొట్లాట జరిగిన ఫలితంగా పోలింగు రద్దు చేయబడింది. ఈ కేంద్రంలో తిరిగి పోలింగు జరపాలని ఉత్తర్వు చేశారు.

రాంబాన్ నియోజక వర్గంలో చక్కా పోలింగు కేంద్రంలో మొన్న ఒక ఇండిపెండెంట్ అభ్యర్థికి చెందిన పోలింగు ఏజెంట్లు బ్యాలెట్ పెట్టెలను అపహరించుకు పోయారు. అందు చేత ఇక్కడ తిరిగి పోలింగు జరుగుతుందని ఎన్నికల అధికారి చెప్పారు.

మిగతా అన్ని ప్రాంతాలలోను పోలింగు ప్రశాంతంగా జరిగిందని ఆయన చెప్పారు.

—:o:—

ఎన్నికల ఫలితాల ప్రకటన

సమాచారకేంద్రం ఏర్పాటు

విజయవాడ, మార్చి 10: ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించడానికి ఒక్కటి రాష్ట్ర సమాచార కేంద్రంవద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఫలితాలను ప్రకటించటానికి ఈ పెద్దబోర్డును ఏర్పాటు చేస్తున్నారు. దూరదర్శన యంత్రాల మోయంతో ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తారు. ఈ ఏర్పాటు 11వ తేదీ సాయంకాలం నుండి నిర్విరామంగా కొనసాగుతుంది.

మైసూరు రాష్ట్రంలో పోలింగ్ కార్యక్రమం పూర్తి

గ్రామీణ వోటర్లలో అధికోత్సాహం, పట్టణ ప్రజలలో ఉదాసీన వైఖరి

బెంగుళూరు, మార్చి 10 : మైసూరు రాష్ట్రంలో ఎన్నికల కార్యక్రమం నిన్న ప్రశాంతంగా ముగిసింది. మార్చి 5వ తేదీన జరిగిన మొదటి ఘట్టం పోలింగ్‌లో ఎలానే నిన్న జరిగిన రెండవ ఘట్టం పోలింగ్‌లో కూడా గ్రామీణ ప్రజలు ఎక్కువగా పాల్గొన్నారు.

నిన్న పోలింగ్ జరిగిన 109 నియోజకవర్గాలలో సుమారు 60 శాతం వోట్లు పడిట్లు తెలుస్తున్నది. నిన్న మొత్తం 397 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. పట్టణ ప్రాంతాలలో వోటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నట్లుగా కనిపించలేదు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ స్త్రీలు ముందంజ వేశారు.

గుల్బర్గాలో పోయిన వారం తీవ్రంగా అల్లర్లు జరిగినప్పటికీ ఆ ప్రభావం వోటర్లపై పడలేదు. ఆ ప్రాంతంలో సుమారు 70 శాతం వోట్లు పడినట్లు తెలుస్తున్నది. ఆనేక మంది ముస్లిం మహిళలు వర్షాలలో వుండి వోటు వేశారు. కూడావూరు నియోజకవర్గంలో 21 మంది అంధులు కూడా తమ వోట్లను వేశారు.

మైసూరు జిల్లాలలో సరాసరి 50 శాతం వోట్లు పడినవి. ధార్వార్, తుంకూర్ జిల్లాలలో 60 శాతం వోట్లు పడినట్లు తెలుస్తున్నది. ఉత్తర కనరా జిల్లాలో ఉదయం మరుకుగా పోలింగ్ జరిగినప్పటికీ, మధ్యాహ్నం నుండి మందకడిగా పోలింగ్ సాగింది. తీర ప్రాంతాలలో బెస్తవారు బారులు తీరి నిలుచుని తమ వోట్లు వేసి వెళ్ళారు.

మైసూరు, మహారాష్ట్రల మధ్య వివాదంగా వున్న బెల్గాంలో ముమ్మరంగా— సుమారు 70 శాతం వరకువోట్లు—పడినట్లు తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో 2వ దఫా 60 శాతంపోలింగ్

జైపూర్, మార్చి 10 : రాజస్థాన్‌లో నిన్న జరిగిన రెండవదఫా పోలింగ్‌లో 66 నియోజకవర్గాలలో సుమారు 60 శాతం వోట్లు పడినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాలలోని 25 జిల్లాలలో ఈ పోలింగు జరిగింది. రాజస్థాన్‌లో తుది విడత పోలింగ్ రేపు 50 నియోజకవర్గాలలో జరుగగలదు. రాష్ట్ర శాసనసభలో మొత్తం స్థానాలు 184.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాజా మాన్ సింగ్ పోటీ చేస్తున్న కుంబేర్ నియోజకవర్గంలో 80 శాతానికి పైగా వోట్లు పోలయినవని తెలుస్తున్నది. ఆయన ఎరుసగా వాలుగు సార్లుగా శాసనసభలో సభ్యులు. ఈసారి ఈ నియోజకవర్గములో రాజా మాన్ సింగ్‌పై మరో ఎం. ఎల్. ఏ. శ్రీ నాథి సింగ్ పోటీ చేస్తున్నారు. ఆయన ఇటీవలనే సోషలిస్టు పార్టీని వదలి కాంగ్రెసులో చేరారు.

భరత్‌పూర్ నియోజకవర్గంలో భరత్‌పూర్ మాజీ రాజా శ్రీ బ్రిజేంద్రసింగ్ జనసంఘం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రధాన ప్రత్యర్థిగా ఇటీవలనే సోషలిస్టుపార్టీని విడిచి కాంగ్రెసులో చేరిన శ్రీ ముకుంద్ బెహారీ గాయెల్ పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో సుమారు 60 శాతం వోట్లు పడినట్లు అంచనా.

షెడ్యూల్ తరగతులకు ప్రత్యేకించిన పిపల్ ఖుంట్, ఖువల్ మర్ నియోజకవర్గాలలో 70 శాతం వోట్లు పడినట్లు తెలుస్తున్నది. మదోపూర్‌లోని జలంధర్ కేంద్రంలో పోలీసులకు, కొందరు వ్యక్తులకు కొట్లాట జరిగింది. ప్రిసైడింగ్ అధికారి జోక్యం చేసుకుని సర్దివేశారు.

నూటికి నూరు వోట్ల పోలు

హైదరాబాద్, మార్చి 10 : హైదరాబాద్ జిల్లా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని రెండు గ్రామాలలో 8వ తేదీన జరిగిన పోలింగులో నూటికి నూరు వోట్లు పోలైనాయి.

జిల్లా కలెక్టరు శ్రీ టి. లక్ష్మారెడ్డి బుధవారం జరిగిన పోలింగ్ అంకెలను ఇస్తూ నిన్న ఈ విషయం వెల్లడించారు.

ఆరెండు గ్రామాలు— అమర్‌పేట మొత్తం వోటర్లు 631, మకునూర్ మొత్తం వోటర్లు 330 మంది.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరో 18పోలింగ్ కేంద్రాలలో నూటికి 90 మంది నుంచి 98 వోట్లు పోలైనాయి. మొత్తం నియోజకవర్గములో పోలైన వోట్ల శాతం 75.7 అని జిల్లాలోకెల్లా ఇదే అత్యధికమైన సంఖ్య అని కలెక్టరు చెప్పారు. మొత్తము 78029 వోటర్లకు 59103 మంది వోటు వేశారు. తరువాత స్థానం చేవెళ్లది. ఈ నియోజకవర్గంలో మొత్తం 74711 వోటర్లకు 46898 మంది— అంటే 62 శాతం వోటు వేశారు. పరిగి నియోజకవర్గంలో మొత్తం వోటర్లు 91885 మందిలోనూ 51700 మంది అంటే 56.4 శాతం వోటు వేశారు.

మణిపూర్‌లో పోలింగ్ పూర్తి

ఇంఫాల్, మార్చి 10 : మణిపూర్‌లో ఎన్నికల కార్యక్రమం పూర్తి అయింది. నిన్న జరిగిన రెండవ, తుది ఘట్టం పోలింగ్ 19 శాసన సభ నియోజక వర్గాలలో జరిగింది. నిన్న ముమ్మరంగా పోలింగ్ జరిగినట్లు వార్తలు అందాయి.

దక్షిణమణిపూర్‌లో 75 శాతానికి పైగా వోట్లు పడినట్లు ఎలెక్టోరల్ అధికారి తెలిపారు.

30 వేల మైళ్ళు ఎన్నికల యాత్ర చేసిన ప్రధాని ఇందిరాగాంధి

కలకత్తా, మార్చి 10 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పూర్వి సంచికుండా 26 రోజులపాటు దేశమంతటా జరిపిన ఎన్నికల పర్యటన నిన్న మధ్యాహ్నం ముగిసింది.

శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కలకత్తాకు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంటాయ్, జపోర్ గ్రామ్, పురూలియా, బగ్నాన్, బరూయిపూర్, బరానత్‌లలో పెద్ద పెద్ద బహిరంగ సభలలో ప్రసంగించారు.

తమ పార్టీ అభ్యర్థులకు, సి. పి. ఐ. అభ్యర్థులకు వోటు చేయవలసిందిగా ప్రధానమంత్రి కంటాయ్, బరానత్ సభలలో వోటర్లకు విజ్ఞప్తి చేశారు.

సి. పి. ఐ. కాంగ్రెసు విధానాలు పెక్కింటిని బలపరిచిందని, బంగ్లాదేశ్ విమోచనలో కేంద్రానికి తోడ్పడిందని, ఆమె వివరించారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు, సి. పి. ఐ. ల మధ్య ఎన్నికల పొత్తు ఉన్నది.

మార్క్సిస్టులు అవకాశవాదులని ప్రధాని ఆరోపించారు.

ప్రధాని అస్సాం వెళ్లినా పశ్చిమ బెంగాల్ వెళ్లినా, రాజస్థాన్, పంజాబ్ గుజరాత్, లేదా మైసూరును సందర్శించినా ప్రజలనుంచి ఆదరపూర్వకమయిన స్వాగతం లభించింది. ఆమె 30 వేల మైళ్ళు ప్రయాణం చేశారు. 185 సభలలో ప్రసంగించారు. ఒక సమావేశం నుంచి మరొక సమావేశానికి వెళ్లడానికి హెలికాప్టర్ ఉపయోగించారు. రోజుకు కనీసం 10 సభలలో పాల్గొన్నారు.

భారత, సోవియట్ మైత్రి శాంతి యుత సహజీవనానికి దోహదం

టాస్ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 10 : రాజకీయ వ్యవస్థలలో నిబేధాలున్నప్పటికీ భారత— సోవియట్ దేశాల మధ్య మైత్రి శాంతియుత సహజీవనవిధానాన్ని ప్రోత్సహించిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రశంసించారు.

స్నేహానికి, ప్రపంచ శాంతికనం జరిపే కృషికి అంతరంగికంగా ఉన్న రాజకీయ వ్యవస్థలు అడ్డు రావని భారత్— సోవియట్ మైత్రి చరిత్ర స్పష్టం చేస్తున్నది. శాంతియుత సహజీవన విధానం ప్రపంచ వ్యాప్తంగా ఇతోధికమైన మానవళి పొందుతున్నది. సోవియట్ యూనియన్, భారతదేశం తమ సంబంధాల ద్వారా చూపిన ఆదర్శమే ఇందుకు ప్రధాన కారణం అని కూడా శ్రీమతి గాంధి టాస్ వార్తా సంస్థ విలేఖరికి ఇచ్చిన ఒకఇంటర్వ్యూలో తెల్పారు. భారత— సోవియట్ దేశాల మధ్య దవుత్య సంబంధాల 25వ వార్షికత్సవం సందర్భంగా సోవియట్ పత్రికలిటరేచుర్నియాగజెటా విలేఖరి ప్రధానమంత్రితో ఈ గోష్ఠి జరిపారు.

శ్రీమతి గాంధి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, సోవియట్, భారత దేశాలు ఇటీవల కుదుర్చుకున్న శాంతి, స్నేహం, సహకారం ఒప్పందం ఉభయ దేశాల మధ్య సంబంధానికి విదర్శనమనీ, ఆ సంబంధం అంతర్జాతీయ సమ్యద్భావనకి, సంక్షేమానికి, శాంతికి తోడ్పడిందనీ అన్నారు.

ఆర్థిక రంగాలలోనూ మన సంబంధాల విస్తరణకు అది సమర్థవంతమైన ప్రాతిపదిక కాగలదు అని కూడా ఆమె అన్నారు.

గత 25 సంవత్సరాలలో మన ఉభయ దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సహకారం బాగా వృద్ధి చెందింది. సోవియట్ ఆర్థిక సహాయం మాకు ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడింది. వాణిజ్యం వృద్ధి చెంది ఉభయ దేశాలకు ప్రయోజనం కలిగింది అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

వారం ముందుగానే లొంగుబాటుకు నియాజీ ఆలోచన

న్యూఢిల్లీ, మార్చి 10 : భారత సేనలకు లొంగి పోయిన నాటికి వారం రోజులకు ముందుగానే లొంగి పోవాలని బంగ్లాదేశ్‌లోని పాక్ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ నియాజీ అనుకున్నారట. బంగ్లాదేశ్ విమోచన యుద్ధంపై యుటీవల వెలువడిన గ్రంథంలో యీ విషయం తెలియ జేశారు.

డిసెంబరు 16వ పాక్ సేన లొంగుబాటుకు ఒప్పందంపై చర్చలకు తూర్పు రంగంలోని సిబ్బంది అధికారి మేజర్ జనరల్ జాకబ్ డకా వచ్చినప్పుడు జనరల్ నియాజీ యీ విషయం తెలిపారట.

డి. ఆర్. మనేకర్ వ్రాసిన గ్రంథం పాకిస్తాన్ జాట్‌టు సైజ అనే గ్రంథంలో యీ విషయాలు ఉన్నాయి. ఒప్పందం ప్రతులను ఇచ్చిపుచ్చుకున్న తరువాత జనరల్ జాకబ్‌తో పాటాడుతూ తాను వారం రోజుల క్రితమే వోటమిని గ్రహించానని, లొంగి పోవాలని అనుకున్నానని అన్నారట. అయితే జనరల్ నియాజీని పైవాగాని, అమెరికా సప్తమ నౌకాదళంగాని రక్షించ గలవని జనరల్ యూహ్యాఖాన్ పోపీ యిస్తూ వచ్చారట. కాని ఆ తరువాత అవసరమైతే యుద్ధం నిలిపి వేయవలసిందిగా జనరల్ యూహ్యాఖాన్ సలహా యిచ్చారట.

స్వశక్తి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

నినాదాలకు ప్రజలు మోసపోరాదని

సంస్థా కాంగ్రెస్ నాయకుడు కామరాజ్ హెచ్చరిక

కోయంబత్తూరు, మార్చి 10 : దేశాభివృద్ధికి స్వశక్తి పై ఆధారపడాలని, విదేశ సహాయం పై ఆధారపడే దోరణ

నాయకత్వం మార్పు సమస్యపై సంజీవయ్యతో తెలంగాణా నాయకుల సమాలోచన

12న శ్రీ పి. వి., ఇస్మాయిల్ ఢిల్లీ ప్రయాణం: 17వ తేదీన అధిష్టానవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావడంతో, పార్టీ నాయకుని ఎన్నికపై కాంగ్రెస్ అధిష్టానవర్గం సలహా కోసం రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు ఢిల్లీకి రావడం ప్రారంభించారు.

నిన్న ఇక్కడికి వచ్చినవారిలో తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య, పరిశ్రమల మంత్రి శ్రీ జె. చొక్కారావు, రాజీనామాచేసిన మంత్రులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి ఉన్నారు.

నాయకత్వంలో మార్పు కావాలని కాంగ్రెస్‌లో ఒక వర్గం కోరుతున్నదని హైదరాబాదునుంచి వార్తలు అందుతున్నాయి. ఈ సమయంలో వీరు ఇక్కడికి వచ్చారు. రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం శ్రీ పి. వి. నరసింహారావు నాయకులు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 17 న బంగ్లాదేశ్ పర్యటనకు బయలుదేరడానికి ముందు ఆంధ్ర శాసనసభా పార్టీ నాయకుని సమస్యపై కాంగ్రెస్ అధిష్టాన వర్గం నిర్ణయం తీసికోగలదని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్‌ఇస్మాయిల్ ఈ నెల 12 న ఢిల్లీకి రావలసి ఉంది.

నాయకత్వంలో మార్పు అనేది ఉంటే వివిధ ప్రాంతాల నాయకులమధ్య ఎన్నిక అవగాహన ప్రకారం కొత్త నాయకుడు తెలంగాణకు చెందిన వాడయి ఉండాలి. శ్రీ సరసింహారావు, తెలంగాణాకు చెందినవారు ఆయన గత యేడాది రెండవ పక్షంలో ముఖ్యమంత్రి అయ్యారు.

శ్రీ అంజయ్య నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రానికి సుస్థిరమయ, అభ్యుదయకరమయిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల నాయకుని ప్రధాని ఎన్నిక చేయగలరని తాము, ఆంధ్రలోని ఇతర కాంగ్రెస్ వాదులు విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నాయకులు నిన్న సాయంకాలం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యను కలిసికొన్నారు. నేడుగాని, రేపుగాని ప్రధానమంత్రిని కలిసికోవాలని వీరు చూస్తున్నారు.

——:o:——

130 సంవత్సరాల వృద్ధురాలి వోటు

బెంగుళూరు, మార్చి 10: టిదర్ పట్టణంలో 130 సంవత్సరాల వృద్ధురాలు వోటు చెయ్యడం మైసూరులో నిన్న జరిగిన పోలింగులో విశేషంగా చెప్పుకోదగ్గ అంశమని నిన్న సాయంత్రం యిక్కడకు అధికార పూర్వకంగా సమాచారం అందింది.

ఆమె పేరు శ్రీమతి చందబా. ఆమె కుమారుడు ఆమెను ఎత్తుకు తీసుకువచ్చాడు.

మైసూరు జిల్లా గుండ్లుపేట నియోజకవర్గంలో శ్రీ మాడానాయక్ అనే తత్రాధిక వృద్ధుడు వోటువేశారు.

జన్మతహా వికలాంగుడైన శ్రీ వెంకటస్వామి అనే 40 సంవత్సరాల వ్యక్తి బెంగుళూరుజిల్లా ఉదూర్ నియోజక వర్గంలో వోటు వేశాడు. ఒకవక్షవాత వ్యాధిగ్రస్తుడు కూడా అదే పోలింగ్ కేంద్రంలో వోటు వేశాడు.

ప్రధాని

కలకత్తా, మార్చి 10 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పశ్చిమ బెంగాల్‌లో రెండు రోజుల ఎన్నికల పర్యటనను ముగించుకొని నిన్న మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లారు. కేంద్రమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే కూడా అదే విమానంలో ఢిల్లీ వెళ్లారు.

గుంటూరులో దొంగవోటు యత్నం విఫలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 10: గుంటూరు— 2 నియోజక వర్గంలోని కొరిటిపాడు ప్రాంతంలోని 40 నెంబరు బూత్‌లో మొన్న దొంగవోటు వేయడానికి ఒక వ్యక్తి చేసిన యత్నం విఫలమయింది. ఆ వ్యక్తిని అనుమానించి, ఒక ఏజంటు ఛాలంజి చేయగా నిజం చెప్పవలసిందనీ, లేకపోతే పోలీసులకప్పగిస్తామనీ, జైలులో ఉండవలసి వస్తుందనీ ప్రిసైడింగ్‌ఆఫీసరు వోటు వేయడానికి వచ్చినవానితో చెప్పగా, ఆ వ్యక్తి వోటు వేయనని చెప్పి వెళ్లి పోయాడని తెలిసింది.

దౌర్జన్య చర్యల వల్ల అభివృద్ధి పథకాలకు అవరోధం

పశ్చిమ బెంగాల్ పర్యటనలో ప్రధాని వివరణ

బారసాత్, మార్చి 10: శ్రామిక వర్గం వట్ల న్యాయ సమ్మతంగా వ్యవహరించాలని, ఆధునిక ప్రపంచంలో ఈ వర్గానికి సముచిత స్థాన కలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

నిన్నక్కడ జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆమె మాట్లాడుతూ కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించడం లేదనీ, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు అభివృద్ధి చేయడం లేదనీ కొన్ని సందర్భాలలో ఫిర్యాదులు వస్తున్నవనీ, ఈ పరిస్థితి కొనసాగడానికి తాను అనుమతించనని అన్నారు.

పారిశ్రామిక రంగంలో యజమానులకు నవీనానికి మధ్య సత్సంబంధాలు వుండాలని శాంతి నెలకొనాలని తాను కోరుతున్నానని, అప్పుడు సమ్మెలకు, లాక్‌ఔట్లకు అవకాశం వుండదని శ్రీమతి గాంధి అన్నారు.

పారిశ్రామిక శాంతి రెండేళ్లవరకు కొనసాగడానికి కొన్ని ట్రేడ్ యూనియన్లు అంగీకరించినవని, ఏ పరిశ్రమను మూసివేయరాదని కూడా ఏరు కోరారని, దాని మార్క్సిస్టులకు మాత్రం ఇది ఇష్టం లేదని అందుచేతకార్మికులలో కొన్ని వర్గాల మధ్య సంఘర్షణలు ఏర్పడి దేశ ప్రయోజనాలకు అవరోధంకలిగే విధంగా ఉత్పత్తి తెబ్బతింటుందనిఆమెచెప్పారు.

24 పరగణాలు, మిద్నపూర్, హావురా జిల్లాలలోని నాలుగు పట్టణాలలో శ్రీమతి గాంధి ప్రసంగించారు.

సమ్యక్సంఘటన ప్రభుత్వాల కాలంలో అనేక ఫ్యాక్టరీలు మూసి వేయబడినవని కాని రాష్ట్ర పరిపాలన కాలంలో పరిస్థితి మెరుగుపడి మూతపడిన వాటిలో చాలా ఫ్యాక్టరీలు తిరిగి ప్రారంభమైనవని ఆమె తెలిపారు.

పశ్చిమ బెంగాల్ అభ్యుదయ రాష్ట్రమని అనేక రంగాలలో ఇది దేశానికి నాయకత్వాన్ని ఇచ్చినదని, నిన్న మన దేశానికి కొత్త నాయకత్వం అవసరమని, దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు శీఘ్రంగా అమలు జరుగవలసివున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

పేదరికం నిర్మూలనకు, వెనుకబడినవర్గాల ఆర్థిక పురోగతికి ప్రజలు కష్టించి పనిచేయాలని దవుర్జన్య చర్యల ఫలితంగా పశ్చిమబెంగాలుకు చెడ్డ పేరు వచ్చిందని, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగాలంటే దవుర్జన్య చర్యలకు స్వస్తి జరగాలని ఆమె పేర్కొన్నారు.

అభ్యుదయకర ప్రజాస్వామ్య సంఘటన అభ్యర్థులను గెలిపించడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పితే పశ్చిమ బెంగాల్ ప్రజలకు కొత్త అవకాశం లభించ గలదని ఆమె అన్నారు.

——:o:——

పోలింగ్ తర్వాత కొట్లాట: 10మందికి గాయాలు

జల్‌పూర్ గ్రామంలో

హైదరాబాద్, మార్చి 01: ఒంగోలుజిల్లా హజ్‌పూర్ గ్రామంలో మొన్న సాయంత్రం పోలింగ్ అనంతరం యిద్దరు అభ్యర్థులకు సంబంధించిన కార్యకర్తల మధ్య జరిగిన సంఘర్షణలో పది మంది కార్యకర్తలు గాయపడ్డారనినిన్నిక్కడకు అధికారపూర్వకంగా తెలియవచ్చింది. మొత్తం ఎందమంది కార్యకర్తల మధ్య ఈ సంఘర్షణ జరిగింది. ఆ ప్రాంతానికి ఆదనపు పోలీసు బలగాలు పంపడం జరిగిందని వార్త వచ్చింది.

11వ తేదీ ఆఖరు దఫా పోలింగ్‌కు రంగం సిద్ధం

బెంగాల్, పంజాబ్ మొదలైన పది రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం పూర్తి

న్యూఢిల్లీ, మార్చి 10: దేశ వ్యాప్తంగా ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న 1008 శాసన సభ స్థానాలలో శనివారం నాడు జరిగే ఆఖరు దఫా వోటింగుకు నిన్న ఎన్నికల ప్రచారం ముగిసింది.

నిన్న ప్రచారం ముగిసిన ప్రాంతాలలో పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి.

వీటిలో పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలు, ఢిల్లీ, గోవా కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో ఒక్క రోజు—శనివారం—పోలింగ్ జరుగుతోంది.

అస్సాం, బీహార్, కాశ్మీర్, మధ్యప్రదేశ్, మణిపూర్, రాజస్థాన్‌లలోని కొన్ని నియోజక వర్గాలలో శనివారం నాటి పోలింగులో, ఈ రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తి అవుతాయి.

పశ్చిమ బెంగాల్‌లో అక్కడక్కడ దవుర్జన్య పూరిత సంఘటనలు జరిగాయి. ఈ రాష్ట్రంలో ప్రధాని శ్రీమతిగాంధి మూడు దఫాలలో అన్ని జిల్లాలలోను పర్యటించారు. ఈ రాష్ట్రంలోని 280 సీట్లకు 22,701,070 మంది వోటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. మొత్తం 833 మంది పోటీ చేస్తున్నారు.

ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు సిద్ధార్థ శంకరరే, జగ్‌జీవన్‌రాం, చవాన్, కె. సి. పంత్, కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి బక్షీగులాం మహమ్మద్ ప్రచారం చేశారు.

శ్రీ డాంగే, కేరళ ముఖ్యమంత్రి అచ్యుత మీనన్‌లు కాంగ్రెసు నాయకత్వంలోని అభ్యుదయ ప్రజ స్వామ్య సంఘటనలు ప్రచారం చేశారు. వీరిలో సీ. పీ. ఐ. ఉంది.

మార్క్సిస్టు ఫ్రంట్ తరపున శ్రీ సంబూద్రిపాద్, పీ. రామమూర్తి, జ్యోతిబసు ప్రమోద్‌దాస్‌గుప్తా, జ్యోతిర్మయిబోసు ప్రభృతులు ప్రచారం చేశారు.

98 నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతున్నది. 110 స్థానాలలో ముక్కోణపు పోటీ, 72 స్థానాలలో బహుముఖ పోటీ జరుగుతున్నది. పోలింగుకు రంగం సిద్ధం చేయబడింది.

కాంగ్రెసు పార్టీ 237 నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు పార్టీతో పొత్తు పెట్టుకున్న మితవాద కమ్యూనిస్టులు 41 స్థానాలలో పోటీ చేస్తున్నారు. తిరుగుబాటు సీ. ఎన్. సీ. అభ్యర్థిని కాంగ్రెసు బలపరుస్తున్నది.

మార్క్సిస్టు పార్టీ 208 నియోజకవర్గాలలో తన అభ్యర్థులను నిలబెట్టింది. మార్క్సిస్టు ఐక్య సంఘటనలోని పార్టీలు పోటీ చేస్తున్న స్థానాలు:—

రెవిల్యూషనరీ సోషలిస్టు పార్టీ—17. సోషలిస్టు యూనిటీ సెంటర్—13. ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు)— 3. వర్కర్స్ పార్టీ—3, రెవిల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ—3, విప్లవ బంగ్లా కాంగ్రెసు— 2, ఇది గాక పార్వర్డు బ్లాకు నిలబెట్టిన మొత్తం 19 మంది అభ్యర్థులను, నలుగురు సోషలిస్టు పార్టీ అభ్యర్థులను ఒక గూర్కాలీగ్ అభ్యర్థిని, ఏడుగురు ఇండిపెండెంట్లను మార్క్సిస్టు పార్టీ బలపరుస్తున్నది.

మహారాష్ట్ర, మేఘాలయ మైసూరుల్లో పోలింగ్ పూర్తి

రాజస్థాన్, మణిపూర్, కాశ్మీర్‌లలో 2వ విడత పోలింగ్: నాగపూర్‌లో 75 మంది అంధులచే ఓటింగ్

న్యూఢిల్లీ, మార్చి 10: నిన్న మహారాష్ట్ర, మేఘాలయ, మైసూరులలో పోలింగు పూర్తి కావడంతో, పోలింగు పూర్తయిన రాష్ట్రాల సంఖ్యఆరు అయింది. తక్కిన మూడురాష్ట్రాలు అంధ్రప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లలో మొన్నటి పోలింగు పూర్తి అయింది.

రాజస్థాన్, మణిపూర్, కాశ్మీర్‌లలో నిన్న పోలింగు రెండవ దఫా జరిగింది. ఇక్కడ మరో రోజు కూడా జరుగుతుంది.

రాజస్థాన్ శాసనసభకు నిన్న 66 స్థానాలకు ఎన్నికలు జరగడంతో, మొత్తం 133 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి.

బీహార్ ఒక్క రాష్ట్రంలోను నాలుగు దఫాలలో పోలింగు జరుగుతుంది. నిన్న మూడవ దఫా పూర్తయింది. ఇదివరలోకన్నా నిన్న యీ రాష్ట్రంలో పోలింగు ముమ్మరంగా జరిగింది.

మహారాష్ట్రలో

బొంబాయి : గ్రేటర్ బొంబాయిలోని నియోజక వర్గాలలో నిన్న 65 నుంచి 70 శాతం వరకు వోట్లు పోలయినవి. ఇక్కడ 31 లక్షల మంది వోటర్లు ఉన్నారు. దీనితో మహారాష్ట్రలో మూడవ ఘట్టం పోలింగు జరిగి ఎన్నికలు పూర్తి అయినవి.

పూనా నగరంలో 75 శాతం వోట్లు పోలయినవి.

మధ్యాహ్నం మూడున్నర గంటలకు పోలీపూర్, నాగపూర్‌లలో 50 శాతం వోట్లు పోలయినవి.

బొంబాయి ఉత్తర ప్రాంతం నియోజక వర్గాలలో వోటింగు శాతం పెరుగుతుందన్న భావంతో పోలింగు గడువు ఒకగంట పెంచారు.

మహారాష్ట్రలో మూడవ తరహా పోలింగు 83 నియోజక వర్గాలలో జరిగింది. వీటిలో బొంబాయిలో 28, పూనా, నాగపూర్, సోలాపూర్‌లలో 13 నియోజక వర్గాలు ఉన్నవి.

ఈ నాలుగు నగరాలలోను 246 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

నాగపూర్‌లోని నాలుగు నియోజక వర్గాలలోను 65 నుంచి 70 శాతం వరకు వోట్లు పోలయినవి.

ఇక్కడ 75 మంది అంధులు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు.

మైసూరులో

బెంగుళూరు : మైసూరు శాసన సభలోని 109 స్థానాలకు నిన్న రెండవ దఫా వోటింగు జరుగడంలో 216 స్థానాల శాసన సభకు ఎన్నికలు పూర్తయ్యాయి.

రాజధానికి చేరిన తొలి అంచనాల ప్రకారం కన్నిచోట్ల పోలింగు ఒక మాదిరిగాను, మరికొన్నిచోట్ల ఉధృతంగాను సాగింది. మొత్తం మీద ఏలైశాతానికి సైగా వోట్లు పోలయినాయని అంచనా.

రాష్ట్రం అంతటా పోలింగు ప్రశాంతంగా జరిగినట్లు నిన్న సాయంకాలం ఉన్నత పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

శాసన సభకు మొత్తం 820 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నెల 11వ తేదీన జరిగే ఫలితాల కోసం వీరు ఎదురు చూస్తున్నారు. ఆత్యధిక స్థానాల ఫలితాలు ఇక్కడికి ఆ రోజు అర్ధరాత్రికి తెలియ గలవని భావిస్తున్నారు. ప్రభుత్వాన్ని ఏ పార్టీ చేపట్టగలదో అప్పుడు తెలుస్తుంది.

తమకే అధికంగా వోట్లు వచ్చినట్లు ఉభయ కాంగ్రెస్ వర్గాలవారు వాదిస్తున్నారు. లోక్‌సభ మధ్యంతర ఎన్నికల ఫలితాలు కొత్తకాంగ్రెస్‌కే అమితాశ్చర్యాన్ని కలగజేశాయి. ఇప్పుడు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో చాలా మంది వోటర్ల భావాన్ని గ్రహించలేకపోయారు.

నిన్న పోలింగులో ఇంచుమించు అన్ని ప్రాంతాలలోను మహిళలు, కార్మికులు అధికంగా పాల్గొన్నారు. చాలా నియోజక వర్గాలలో—ముఖ్యంగా దక్షిణ, ఉత్తర కనరాలలో — మధ్యాహ్నానికే 50 శాతం వోట్లు పోలయ్యాయి. సరిహద్దులోని బెల్గాం పట్టణంలో 1 గంటకు ముందే 50 శాతం మించి వోట్లుపడ్డాయి.

దక్షిణ కనరా జిల్లాలో నిన్న పోలింగు జరిగిన 9 నియోజక వర్గాలలోను పురుషుల కన్నా స్త్రీలే అధికంగా వోటు చేశారు.

నిన్న ఎన్నికలు జరిగిన స్థానాలలో మొత్తం 397 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో 53 మంది మాజీ శాసనసభ్యులు.

మాండ్యలో మాజీమంత్రి, సంస్థాకాంగ్రెస్‌కు కీలక వ్యక్తి అయిన శ్రీ ఎ. వి. శంకర కొత్తకాంగ్రెస్ అభ్యర్థితో తీవ్రమైన పోటీ జరిగింది. ఈ అభ్యర్థి నిన్న కాంట్రాక్టరు.

లోక్‌సభ మధ్యంతర ఎన్నికల ముందు సంస్థాకాంగ్రెస్ నుంచి రాజీనామా చేసిన మాజీ మంత్రులు శ్రీ మహమ్మద్ ఆలీ, వి. ఎల్. పాటిల్ కొత్తకాంగ్రెసు తరపున పోటీ చేస్తున్నారు.

కాశ్మీర్

శ్రీనగర్ : శాసన సభ ఎన్నికలలో పాల్గొన వద్దని ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులు విజ్ఞప్తి చేసినప్పటికీ, బల్ముల్లా జిల్లాలోని 13 నియోజక వర్గాలలో నిన్న ముమ్మరంగా పోలింగు జరిగింది. నిన్న జరిగిన రెండవదఫా వోటింగుతో, శాసనసభ ఎన్నికలు పూర్తయ్యాయి.

కాశ్మీర్‌లోచలిఅధికంగాఉన్నావోటర్లు అధిక సంఖ్యలో వచ్చి వోటు చేశారు. పోలింగు ఉదయం 8—30కు ప్రారంభం కావడానికిముందే స్త్రీ, పురుషులు పెక్కుమంది బూత్‌లవద్ద వరుసలలో ఉన్నారు.

మేఘాలయ

షిల్లాంగ్ : కొత్త రాష్ట్రమైన మేఘాలయలో నిన్న 57 శాసనసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 60 స్థానాలలోను మూడు స్థానాలకు—ముఖ్యమంత్రి కెప్టెన్ విలియంసంగ్మా నవా అఖిల కొండజాతి నాయకుల మహాసభ అభ్యర్థులు ముగ్గురు పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

మొత్తం 198 మంది అభ్యర్థులు పోటీ చేశారు. నిన్న పోలింగ్ జరిగిన ప్రాంతాలలో వోటర్ల సంఖ్య 4,10,000.

గారోహిల్స్ నియోజక వర్గం నుంచి లోక్‌సభ స్థానానికి కూడా నిన్న ఎన్నిక జరిగింది.

స్టేట్ బ్యాంకి యాజమాన్యం వైఖరి మారే వరకు ఆందోళన

రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రకటన

హైదరాబాదు, మార్చి 10: స్టేట్‌బ్యాంకు యాజమాన్యం తమ వైఖరిని మార్చుకునే వరకు ఉద్యోగులు ప్రస్తుత ఆందోళన కొనసాగిస్తారని ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రాజబహదూర్ గౌడ్ నిన్న హెచ్చరించారు.

విజయవాడలో స్టేట్‌బ్యాంక్ శాఖ కార్యాలయం పోలీసు శిబిరంగా తయారైనదని శ్రీ గౌడ్ నిన్న సాయంత్రం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. యాజమాన్యం వైఖరి మార్చుకునే వరకు నిత్యవిధి నిర్వహణలో ప్రతిష్టంభన కొనసాగుతుందని ఆయన అన్నారు. ఉద్యోగులపై దమననీతిని శ్రీ గౌడ్ గర్హించారు.

దమననీతిని వెంటనే విడనాడాలని, విజయవాడ స్టేట్ బ్యాంకు ఉద్యోగులపై అభియోగాలను ఉపసంహరించాలని, అక్రమ బదిలీలను రద్దు పరచాలని, ఆందోళనలో పాల్గొనే ఉద్యోగులపై దమన చర్యలు తీసుకోరాదని అంత వరకు ఆందోళన కొనసాగుతుందని శ్రీ గౌడ్ హెచ్చరించారు.

ఆంధ్ర బ్యాంకు యాజమాన్యం కూడా పారిశ్రామిక సంబంధాలలో దివాలాకోరు విధానాలు అవలంబిస్తున్నట్లు శ్రీ గౌడ్ ఆరోపించారు. ఆంధ్ర బ్యాంకు యాజమాన్యం యూనియన్ నాయకులతో వెంటనే సంప్రతింపులు జరిపి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

రాజమండ్రిలో

రాజమండ్రి, మార్చి 10: రాజమండ్రిలో ఆంధ్ర బ్యాంకుకు చెందిన మూడు బ్రాంచి కార్యాలయాలలోను అధికారులు సహా మొత్తం 60 మంది ఉద్యోగులు గత పారం రోజులుగా నిబంధనల మేరకు పని చేసే ఆందోళన పద్ధతి కొనసాగించి నిన్నటి నుంచి పని నిలుపుదల పద్ధతి ప్రారంభించినందున పనివూర్తిగా స్తంభించి పోయింది.

చీరాలలో

చీరాలలోని ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు దరూనిన్నటినుంచి పని నిలుపుదల సమ్మె ప్రారంభించారు. ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల సంఘం పంపిన ఆదేశాల మనుసరించి వీరీ సమ్మె ప్రారంభించారు.

దీనివల్ల వ్యాపార సంస్థలకు కొంత ఇబ్బంది కలిగింది.

అధికారుల యూనియన్, ఉద్యోగుల యూనియన్‌లో విలీనం కావడాన్ని గుర్తించ దానికి మేనేజ్‌మెంటు నిరాకరిస్తున్నది.

తెగతెంపులు చేసుకున్న దేశాలతో మళ్లీ సంబంధాలకు పాక్ పాట్లు

రావల్పిండి, మార్చి 10: బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించినందుకు పాకిస్తాన్ కొన్ని దేశాలతో సంబంధాలు తెంచుకున్నది. ఈ దేశాలతో మళ్లీ సంబంధాలు పునరుద్ధరించుకొనడానికి భుట్టో సంప్రతింపులు జరుపుతున్నట్లు ప్రభుత్వ వర్గాలవారు నిన్న తెలియచేశారు.

ఈ దేశాలలో బల్గేరియా, పోలెండ్, యుగోస్లావియా, హంగరీ, మంగోలియా, చెకోస్లావేకియా, స్పెయిన్‌లు ఉన్నవి. ఇవన్నీ బంగ్లాదేశ్‌ను ప్రథమదశలోనే గుర్తించాయి.

రిలీజ్ స్టోపన్

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు అల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కథలు—పాటలు — గవర్నమెంటు కాపీరైట్లు లవి పొందుటకై మాతో సంప్రదించండి.
L. R. Swami Co., Trade Mark Agents, 96—A, Mount Road, Teynampet, Madras—18; Phone: 443629.

సొరియాసిస్ చర్మవ్యాధికి
ఆయుర్వేదవైద్య శ్రీ కె.ఎస్. పండిట్ R.M.P. (స్కిన్ స్పెషలిస్టు) గారి సలహా పొందండి. వివరాలకు మమ్మల్ని సంప్రతించండి. లేక [25] పైన స్టాంపుపెట్టి వ్రాయండి.
చీరరత్న ఫార్మసి
2/1A, ట్రైన్ బజార్, నీటి సర్కిల్ బెంగళూరు-2



లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ సంపూర్ణ రామాయణము
లక్ష్మీ పిక్చర్స్
16-3-72 నుండి చూడండి!

ఉగాది

ఆంధ్రప్రజ లందరికీ వారి ఉగాది పండుగ చిరస్మరణీయమైనది. ఆనాడు వారు ఆనందకోలాహలంగా గడిపెదరు.

నృత్యములు — నాటకం, సంగీత కచ్చేరీ — సంతోషమైన సమావేశములు — ఆంధ్ర స్త్రీ లందరు ఉత్సాహంగా ఆనాడు మేలి ఆంధ్ర నరిగ చీరలను ధరించెదరు.

... మీరు కొనుటకు ఆకర్షణీయమైన అనేక నమూనాలు గలవు. ఏర్ కండిషన్డ్

హాండ్ లూమ్ హౌస్

నకు విచ్చేసి యేం కోరి కొనండి.

... ఎన్నుకొనేందుకు అన్ని ప్రాంతాల చీరలు

... వెంకటగిరి, గద్వాల్, ధర్మవరం, కేరళ, బెనారస్, బెంగాల్, కాశ్మీర్, యింకా యెన్నో గలవు.

హాండ్‌లూమ్ హౌస్
9, రతన్ బజారు, మద్రాసు-3.

FDSHHTv



డ్యూవెల్
స్పీడ్‌గ్లాస్ సింథెటిక్ ఎనామిల్



ఖయటి సైన్‌బోర్డులకు, బస్సులు మరియు లారీలకు, తలుపులకు, కిటికీలకు, గ్రిల్స్‌కు, ఫర్నిచర్‌కు ఎంతో యోగ్యమైనది.

భారతదేశంలో తయారుచేయబడు, విశ్వసనీయమైన
ది అల్కలీ అండ్ కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

మహారాష్ట్రలో విద్యుత్ సప్లయిలో కోత

పరిశ్రమలు మూతపడిన వైనం

బొంబాయి, మార్చి 10 : బొంబాయి కల్యాణ్ పూనాల మధ్య గల పారిశ్రామిక కర్మాగారాన్నీ కూడా చాలా భాగం మొన్న పని నిలుపు చేయవలసి వచ్చింది.

మహారాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి సరఫరాలో రెండు రోజులు కోత విధించింది. కొయ్నా ప్రాజెక్టులోని పోఫాలీ విద్యుత్ కేంద్రం మూసివేయబడిన ఫలితంగా యీ అనూహ్యమైన పరిస్థితి ఏర్పడ్డది. బొంబాయిలో గల 58 వస్త్రాల మిల్లులు కూడా పని నిలుపు చేయవలసి వచ్చింది. నగరంలో కూడా ఒక్కో ప్రాంతానికి ఒక్కో గంట చొప్పున విద్యుత్ సరఫరా కోత విధించవలసి వచ్చింది.

పదకొండు రాష్ట్రాలలో కరువు భత్యం హెచ్చింపు

రాష్ట్రప్రభుత్వాలకు రు50కోట్లు అదనపుఖర్చు

ప్రణాళికలో లేని ఖర్చు రు600కోట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 10 : గడచిన ఆరు వారాలలో పదకొండు రాష్ట్రప్రభుత్వాలు తమ ఉద్యోగులకు కరువుభత్యాన్ని పెంచడం వల్ల అదనంగా మరో ఏభై కోట్ల రూపాయలు కాని అంతకు పైగాగాని ఖర్చు అవుతుంది.

రాష్ట్రాలు ఒక దాని వెంబడి ఒకటి ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యాన్ని పెంచడం ముఖ్యంగా ఎన్నికల ముందు జరుగుతూ ఉంటుంది.

ప్రధానంగా 1971 మధ్య వరకు జరిగిన జీతభత్యాల హెచ్చింపు వల్ల రాష్ట్రాల ప్రణాళికలోలేని వ్యయం చతుర్థ ప్రణాళిక వ్యవధి అంతటిలో ఆరు ఎందల కోట్ల రూపాయలు పెరిగింది. ప్రణాళికా సంఘం వారి మధ్యంతర పరిశీలనకు సంబంధించిన పత్రంలో ఈ పెరుగుదలను గురించి పేర్కొనడం జరిగింది.

జీవన వ్యయంలోని పెరుగుదలకు పరిహారాన్ని కోరుతూ కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగులు ఆందోళన జరిపిన ఫలితంగా జనవరి మధ్యలోనుండి రాష్ట్రాలు ఒకదానితర్వాతఒకటికరువుభత్యాన్ని హెచ్చిస్తూ ప్రకటనలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ కరువుభత్యం రేట్లు కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం రేట్లతో సమానంగా ఉండాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల హెచ్చింపు వల్ల కలిగే భారాన్ని పంచుకోవాలని రాష్ట్రాలు కోరుతున్న కోర్కెను కేంద్రం తిరస్కరిస్తూ వస్తున్నది.

ఇటీవల కరువుభత్యాన్ని హెచ్చించడం కాని తాత్కాలిక సహాయాన్ని మంజూరుచేయడం కాని చేసిన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, పంజాబు, గుజరాత్, అస్సాం, యు. పి., బీహారు, మైసూరు, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాలు.

ఈ రాష్ట్రాలు ప్రకటించిన హెచ్చింపుల ఫలితంగా చతుర్థ ప్రణాళికా వ్యవధిలో సింగతా రెండు సంవత్సరాలలో ప్రణాళికలో లేని వ్యయం దగ్గర దగ్గర మరో మూట ఇరవై కోట్లు పెరుగుతుంది. వేతనాల వ్యవహారమై రాజస్థాను వంటి రాష్ట్ర ప్రభుత్వాలు సంఘాలను నియమించడం వల్ల ప్రభుత్వోద్యోగులకు మరికొంత సహాయం హెచ్చింపులు లభించే సూచన కనపడుతున్నది.

బీహార్‌లోని ఒక పోలింగ్ కేంద్రంలో 21 ఏళ్లు నిండిన యువకులు వోటు చేస్తున్న దృశ్యం.

వర్ధమాన దేశాల ఎగుమతులకు ఐరోపా ఆర్థికవ్యవస్థలో రాహితీలు

— పథకంపట్ల భారతదేశం అసంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 10 : ఐరోపా ఆర్థిక వ్యవస్థలో బ్రిటన్ ప్రవేశంవల్ల, ఇంతవరకు తనకు లభిస్తూ వచ్చిన వాణిజ్య ప్రయోజనాలను కోల్పవడం మూలంగా కలిగే నష్టానికి వర్ధమాన దేశాల నుంచి చేసుకునే దిగుమతులకు కొన్ని రాహితీలు కల్పిస్తూ ఐరోపా ఆర్థిక వ్యవస్థ ఆమోదించిన సార్వత్రిక పథకం పరిహారం కాగలదన్న సూచనను భారత్ తిరస్కరిం ంది.

ఐరోపా ఆర్థిక వ్యవస్థలోని దేశాలు ఆమోదించిన ఈ పథకం వివరాలు ఇంకా స్పష్టం కాలేదని కూడా లండన్‌లోని బ్రిటిష్ అధికారులకు భారతదేశం ఇటీవల అందజేసిన ఒక పత్రం పేర్కొన్నది.

ఈ పథకం అమలు కాగలదని భావించినప్పటికీ భారతదేశం ఎగుమతి చేసే కొన్ని సరకులకు దాని ప్రయోజనం అనిశ్చయంగా ఉంటుంది. లేదా బొత్తిగా ప్రయోజనం ఉండదు.

ఐరోపా ఆర్థిక వ్యవస్థతో చేసేవాణిజ్యంలో చెల్లింపుల పరిస్థితి భారతదేశానికి అనుకూలంగా ఉంటున్నదనీ, ఐరోపా ఆర్థిక వ్యవస్థ భారతదేశం నుంచి చేసుకునే దిగుమతులు అది చేసే ఎగుమతులలో సగటున సగంగాని, అంతకంటే తక్కువగా గాని ఉంటున్నదని భారతదేశం సమర్పించిన వినతిపత్రం వివరించారు.

వర్ధమాన దేశాల ఉత్పత్తులకు ప్రవేశం

పాకిస్తాన్‌తో మరొక యుద్ధ ప్రమాదానికి ప్రధానిదే బాధ్యత

వాజపేయీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10 : పాకిస్తాన్‌తో మరొక యుద్ధం రాగల ప్రమాదం ఉందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చెప్పేమాట యదార్థం అయిన పక్షంలో, అందుకు ప్రధానమంత్రియే కారకురాలు అనీ, ప్రధానమంత్రిదే బాధ్యత అనీ, జనసంఘ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ, మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఢిల్లీ మెట్రపాలిటన్ కౌన్సిలుకు, జరిగే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థుల కోసం ప్రచారం నిమిత్తం రాజధానిలో పలు చోట్ల సభలలో శ్రీ వాజపేయీ ప్రసంగిస్తూ

"యుద్ధం సగంలో ఆపి అక్కడితో వదలి వేసినది ప్రధానమంత్రియే" అని ఆయన అన్నారు. కాల్పుల విరమణ జరుగవలసిన దానికంటే కొంచెం తొందరగా జరిగింది, అని అన్నారు.

పాకిస్తాన్ ఇకపై దురాక్రమణ ఎన్నడూజరుపటానికి వీలులేని రీతిలో పరిష్కారం అయ్యేదాకా కాల్పుల విరమణ జరిగి ఉండవలసినది కాదు, అని శ్రీ వాజపేయీ స్పష్టం చేశారు. ఆ సమయాన సైనిక పరిస్థితి పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, భారత్‌కు అనుకూలంగా, ఉన్నది మరికొన్ని రోజులు పోరాటం సాగితే, పాకిస్తానీ సైన్యం వెన్ను విరిగి ఉండేది.

జనసంఘంకు వ్యతిరేకంగా, ప్రధానమంత్రి ఏమాత్రం సంకోచం లేకుండా పట్టి అబద్ధాలు వల్లిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు.

మత సంఘర్షణలకు జనసంఘం పార్టీది బాధ్యత అని ప్రధాని ఎప్పుడూ చేస్తూ వచ్చే ఆరోపణ ఋజువు చేయవలసినదిగా ఆయన ప్రధానమంత్రిని సవాలు చేశారు.

ఒక మతంవారికీ, వేరొక మతంవారికీ పోట్లాట పెట్టటం తమ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలం అవటం చేత, ఇటీవల జరిగిన మత సంఘర్షణలలో ఒకదాన్ని సీ. పీ. ఐ., కొత్తకాంగ్రెసు, వెలలేపారని ఆయన అన్నారు.

జనసంఘం అమెరికా పక్షపాతంతో కూడిన పార్టీ అనే ఆరోపణ కూడా అదే విధంగా నిరాధారమైనదని, ఆయన పేర్కొన్నారు. భారత్ స్వయంసమృద్ధం అవాలని జనసంఘం ఎల్లప్పుడూ కృషి చేసిందనీ, ఏ విదేశం నుంచి అయినాసరే సహాయం అవసరం లేకుండా చేసుకోవాలని ప్రచారం చేస్తూ వచ్చిందనీ శ్రీ వాజపేయీ పేర్కొన్నారు.

విదేశీ ప్రభావం గలిగిన పార్టీ, 1942లో ఉద్యమం సందర్భంగా బ్రిటిష్ పరిపాలకులతో చేతులు కలిపిన పార్టీ అయిన సీ. పీ. ఐ. తో ఈ ఎన్నికలలో కాంగ్రెసు పొత్తు పెట్టుకోనందుకు ఆయన కాంగ్రెసును నిశితంగా విమర్శించారు.

కాంగ్రెసు భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్నదని చెప్పినందువలన ప్రయోజనం ఏమీ లేదని ఎన్నికలలో పోటీ చేస్తున్న 37 మంది మాజీ సంస్థానాధీశులలో, 24 మంది కాంగ్రెసుకు చెందిన వారనీ, శ్రీ వాజపేయీ పేర్కొన్నారు.

—:o:—

కోయంబత్తూరు, మార్చి 10 : పేదరికానికి ఎదగా బ్రతకలేక ఒక కుటుంబం ఎబ్బత్యవును కవుగిలించిన హృదయ విదారక ఘటన ఒకటి ఇక్కడ జరిగింది. ఒడీ పూడూరు అనే గ్రామంలో 50 సంవత్సరాల తల్లి, యుక్త వయస్సులో వున్న ఆమె కుమార్తెలు 18. 14 సంవత్సరాల వయస్సు వారు యిద్దరు, 11 ఏండ్ల కొడుకు ఆత్మహత్య చేసుకున్నారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

సంపూర్ణ ఆరోగ్యం పొందండి



శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందుటకు పెక్సుస్పెషలిస్టు (గుర్తు లోగ సమస్యలు) సుప్రసిద్ధులు. (20 సంవత్సరాల అనుభవం) డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వ. & సా. 4.00నుండి రా.9.30వరకు

రాయ్ మెడికల్ హోల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3.

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్ మేర్కెట్‌రోడ్, మనోహరటాకీస్‌వద్ద సికింద్రాబాద్ (ఫోన్ : 72184)

SIKKIM GOVERNMENT LOTTERY

ఇండియాలో టిక్కెట్లు అమ్ముటకు భారత ప్రభుత్వము వారిచే అధికారము పొందియున్నది.

బహుమతులు బ్రా. తేదీ 4 ఏప్రిల్ 1972

1 వ బహుమతి రు. 1,00,000
+ ఒక అంబాసిడర్ కారు

2 వ బహుమతి (2) రు. 10,000 ఒక్కొక్కటి

మొత్తము బహుమతులు 1083. (ప్రత్యేకంగా కాని లేక పూర్తిగా కాని అమ్ముబడిన ప్రతి 1000 టిక్కెట్లకు ఒక బహుమతి గ్యారంటీగా యివ్వబడును)

ఏజెంట్లకు బోనస్ 10%. 10,000లకు పైగా టిక్కెట్లు కొన్నవారికి పార్సల్ లేక పోస్టింగ్ ఛార్జీలు వెదింపబడవు.

ఈ బహుమతుల అమ్మియు సిక్కిం ప్రభుత్వము వారిచే గ్యారంటీ ఇవ్వబడుతున్నది. బహుమతులు (1 వ బహుమతి మినహా) ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్ లేక యితర క్యాంపు ఆఫీసులందు పొందవచ్చును.

ఒక టిక్కెట్టు వెల రు. 1 మాత్రమే

అధికారము పొందిన ఏజెంట్లందరివద్ద టిక్కెట్లు లభించును.

ఏజెన్సీ వివరములు తెలిసికొనదలచినచోటల సిక్కిం ప్రభుత్వ లాటరీ డైరెక్టర్ నకు వ్రాసి పొందవచ్చును.

ఢిల్లీ ఆఫీసు :— రూం నెం. 10, కాంటినెంటల్ హోటల్ అనెక్సీ, కనాట్ ప్లేస్, న్యూ ఢిల్లీ.



లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ **సంపూర్ణ రామాయణము**

లక్ష్మీ పిక్చర్స్

16-3-72 నుండి చూడండి!

పాలకొల్లులో 108 సం.లు వయస్సుగల వృద్ధ స్త్రీ వోటు వేయటానికి వెడుతున్న దృశ్యం.

ఐ. సి. సి. భారత ప్రతినిధులకు వీసాల మంజూరు సమస్య

దక్షిణ వియత్నాం వైఖరి గురించి విభిన్న వార్తలు : భారత ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 10 : దక్షిణ వియత్నాం ప్రభుత్వము అంతర్జాతీయ కంట్రోలు కమీషన్‌లోని భారత ప్రతినిధివర్గం సభ్యులు దాదాపు 30 మందికి నివాసపు పర్మిట్‌లను వ్యవధి ముగిసిన మీదట తిరిగి మంజూరు చేయరని వచ్చిన వార్తలను గురించి భారతప్రభుత్వము వాకబు చేస్తున్నది.

నిన్న ఇక్కడి దక్షిణ వియత్నాం కాన్సుల్ జనరల్‌ను విదేశాంగ కార్యాలయానికి పిలిపించి సైగాన్‌లోని విదేశ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చేసినట్లుగా పేర్కొన్న ప్రకటన గురించి వివరణ కోరగా, కాన్సుల్ – జనరల్ ఏమీ చెప్పలేకపోయారని తెలుస్తున్నది. సైగాన్‌లో కూడా భారత ప్రభుత్వం ఈ విషయమై వాకబు చేస్తున్నది.

ఈ విషయమై సైగాన్‌లోనుంచి విభిన్నమైన వార్తలు వస్తున్నవి.

అంతర్జాతీయ కంట్రోలు కమీషన్ (ఐ. సి. సి.)లోని భారత సభ్యులకు వీసాలను గడువు పూర్తి అయిన తరువాత తిరిగి మంజూరు చేయటానికి నిరాకరించబడిందనే వార్తను దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రిత్వపు అధికారులు, అక్కడి భారత కాన్సులేట్ అధికారులు కూడా త్రోసిపుచ్చినట్లుగా ఈ వారారంభంలో ఒక వార్త వచ్చింది.

అయితే కడపట అందిన వార్త ప్రకారం, అంతర్జాతీయ కంట్రోలు సంఘంలోని సభ్యులకు నివాసపు పర్మిట్‌లను లోగడవాటి వ్యవధి ముగిసినమీదట తిరిగి మంజూరు చేయటం జరుగదని దక్షిణవియత్నాం విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అనినట్లు తెలియవచ్చింది.

ఈ విభిన్న వార్తల గురించి నిజానిజాల అవగాహనకు భారతప్రభుత్వము వాకబు చేస్తున్నది.



ఏళ్ళక్రితపు అవసరాలకోసం తయారు చేయబడిన ఆహార పదార్థమైన పానీయాన్నే దేనికి తాగుతారు? వీవా తాగండి



వీవా నేటి అవసరాల కోసం తయారైంది

పాతకాలంలో సరేననుకోండి. అప్పుడైతే పాలు, గోధుమ పిండి, మాల్టెడ్ బార్లీ, వీటన్నిటిలో తయారుచేయబడిన ఆహార పదార్థమైన పానీయము వాడుకలో ఉండేది. దానిలో పెద్ద రుచి లేదు, అది తొందరగా కరిగేదీ కాదు. పాత పద్ధతులలో తయారుచేయబడటం వలన కాబోలు దానిలోని బలవర్ధక పదార్థాలలో లోపం ఏర్పడినా, అది తప్ప వేరే పానీయం తాగే అవకాశం లేదు అప్పట్లో. కాని యీనాడు మీకు వీవా దొరుకుతోంది. వీవా శుద్ధమైన క్రీమ్‌తో నిండిన పాలు, గోధుమలు, మాల్టెడ్ బార్లీతో పరిపూర్ణమైనది కావటం వలన, వీవా అన్నిటికన్న రుచికరమైన బలవర్ధకమైన ఆహార పానీయము. అందుకే అది అందరికీ యిష్టం. వీవా ఆధునిక శాస్త్రీయ పద్ధతులతో తయారు చేయబడినది. అందువలనే దీనిలోని బలవర్ధకమైన పదార్థాలలో ఏమాత్రం లోపం రాదు. అది గాక దీనిని కలపటం ఎంతో తేలిక — వెంటనే కరిగిపోతుంది. అందుకే బలవర్ధకమైన ఆహారపు అవసరాన్ని గుర్తించిన యీళ్ళల్లో యీనాడు బంగారు గోధుమ రంగుగల ఆధునిక ఆహార పానీయమైన వీవానే తాగుతాడు. ఎందువలనంటే వాళ్ళకు తెలుసు. వీవాని గూర్చి డాక్టర్ల అభిప్రాయం కూడా అదే నని.

నిన్న దొరకని ఎన్నో మంచి వస్తువులు యీనాడు దొరుకుతున్నాయన్న విదర్శనం వీవా.

ఎక్కువ రుచికోసం, అధిక శక్తి కోసం ఆధునికమైన వీవా

VIVA-V 3 TL

పిల్లల బాగోగులకు బాధ్యులెవరు?

విజయలక్ష్మీ మూవీస్‌వారి **అమ్మమాట**

తల్లికీ తండ్రికీ దూరమైన మంచి మనసుగల కైలాసం భార్య పెంపకంలో అణకువ, అనురాగం గల యువతిగా తయారయింది లక్ష్మి కుమార్తె లలిత! తప్పక చూడండి!

నవయుగ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226